www.jananinadam.com RNI NO.TELTEL /12314

# జననినాదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం Follow :

Simultaneously published from Asifabad & Hyderabad. ఎడిటర్ జాధవ్ రోహిదాష్ సంపుటి : 1 సంచిక:204 శని వారం 21-12- 2024 పేజీలు: 5 వెల: రూ.3.00



విలెకర్లు కావలెను

జననినాదం

ప్రతి అక్షరం సామాన్యుడి అయుధవ తెలుగు దినపత్రిక

సమాజం,స్థానిక రాజకీయ అంశాలపట్లకనీసం అవగాహన కలిగి ఉండి చక్కని రాత,ఓర్పు,నేర్పుగల జర్నలిస్టులకు (జననినాదం) తెలుగుదినపత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఆసిఫాబాద్ జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తిగల వారు సంప్రదించగలరు.

సంప్రదించాల్సిన నెంబర్ 9550100197 9490111460



## భారత్‌లోనే అత్యంత కాలుష్య నగరంగా నిలిచిన

# ఢిల్లీ

2వ పేజీలో...



## భూభారతి బిల్లుకు శాసనసభ

# ఆమోదం

హైదరాబాద్,డిసెంబర్20 : తెలంగాణ అసెంబ్లీలో భూభారతి బిల్లు - 2024 ఆమోదం పొందింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బిల్లును ప్రవేశపెట్టారు. భూ భారతి బిల్లు ప్రవేశ పెట్టే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. బిల్లు ఆమోదం పొందుతుండటంతో ఆనంద భాష్పాలు వస్తున్నాయన్నారు. సభలో భూ భారతి బిల్లు ప్రవేశ పెట్టిన మంత్రి..బిల్లును పాస్ చేయాల్సిందిగా స్పీకర్ ను కోరారు. సభ్యులు ఆమోదిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అనంతరం అసెంబ్లీని స్పీకర్ శనివారానికి వాయిదా వేశారు. భూభారతిపై చర్చ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతి సమస్య భూమితోనే ముడిపడి ఉ ఒదని అన్నారు. తెలంగాణలో ప్రజల ఆత్మగౌరవం నిలబెట్టేది భూమి. భూమిని కాపాడుకునే ప్రయత్నంలో దొడ్డి కొమరయ్య వంటి వారు ప్రాణాలు కోల్పోయారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మల్లు స్వరాజ్యం లాంటి అనేక మంది భూ పోరాటాలు చేశారు. పేదల భూములు కాపాడేందుకు పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేశారు. భూమిలేని పేదలకు ఇందిరాగాంధీ ప్రభుత్వ భూమి ఇచ్చి ఆత్మగౌరవం నిలబెట్టింది. ఆక్రమణలు తొలగించి రైతుల హక్కులు కాపాడేందుకు గత ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు తెచ్చాయని అన్నారు. భూభారతిపై వాడీవేడిగా చర్చ సాగింది. బిల్లుపై విపక్ష బిఆర్ఎస్ సభ్యులు చర్చించకుండా ఆందోళనకు దిగారు.

2వ పేజీలో...


- వాడీవేడి చర్చ అనంతరం సభ తీర్మానం
- ధరణిపై సిబిఐ విచారణకు బిజెపి డిమాండ్
- ప్రతి సమస్యా భూమితో ముడిపడి ఉంది
- భూమికోసం ఎన్నో పోరాటాలు సాగాయి
- ప్రజల ఆత్మగౌరవం నిలబెట్టేది భూమి
- ధరణితో విదేశీ కంపెనీల చేతికి వివరాలు
- సభలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- బిఆర్ఎస్ సభ్యుల తీరుపై ఆగ్రహం



## భారీ యుద్ధానికి

# చైనా సిద్ధం?!

వాషింగ్టన్: చైనా భారీ యుద్ధానికి సిద్ధమవుతున్నదని అమెరికా రక్షణ శాఖ కార్యాలయం తన వార్షిక నివేదికలో వెల్లడించింది. ఇందుకోసం డ్రాగన్ దేశం తగినన్ని అణ్వాయుధాలు, యుద్ధ సామాగ్రిని సమకూర్చుకుం టున్నదని తెలిపింది. పెంటగాన్ నివేదిక ప్రకారం ప్రస్తుతం చైనా దగ్గర 600 అణుబాంబులు, 400 దీర్ఘశ్రేణి ఖండాంతర క్షిపణులు, 1300 మధ్య శ్రేణి అణు క్షిపణులు ఉన్నాయని పెంటగాన్ తెలిపింది. వీటిని భారత్, ఫిలిప్పీన్స్, జపాన్‌పై ప్రయోగించే అవకాశం ఉందని అంచనా వేసింది. అణ్వయుధాల నిల్వ కోసం చైనా కొత్తగా మూడు భూగర్భ బంకర్లను నిర్మించిందని చెప్పింది. చైనా తన అణ్వాయు ధాలను మరింత ప్రాణాంతకంగా ఆధునీకరిస్తున్నదని పెంటగాన్ తన నివేదికలో పేర్కొంది.



2వ పేజీలో...

## హైకోర్టులో కేటీఆర్ క్వాష్

# పిటిషన్

జననినాదం,హైదరాబాద్, డిసెంబర్ 20 : తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో ఏసీబీ కేసుపై క్వాష్ పిటిషన్ వేశారు. ఈ మేరకు కేటీఆర్ తరఫు లాయర్లు జస్టిస్ శ్రవణ్ కుమార్ బెంచ్ ముందు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. భోజన విరామం తర్వాత పిటిషన్‌ను విచారించాలని కోరారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ పిటిషన్‌పై హైకోర్టు నేడు విచారించనుంది. కాగా, లంచ్ మోషన్‌ను సింగిల్ బెంచ్ తిరస్కరించడంతో.. సీజే బెంచ్ ముందు పిటిషన్‌ను దాఖలు చేశారు. కాంగ్రెస్ సర్కార్ కుటిల ప్రయత్నంతో ఫార్ములా ఈ-కార్ రేసులో కేటీఆర్‌పై కేసు నమోదైంది. ఈ-కార్ రేసింగ్‌లో రూ.54.88 కోట్లు దుర్వినియోగం చేశారనే అభియోగంతో కేటీఆర్‌పై ఎంఏయూడీ సెక్రటరీ దానకిశోర్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి ఫిర్యాదు చేశారు. దీంతో కేటీఆర్‌పై ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదుచేసింది. ఎన్నికల నియమావళిని ధిక్కరిస్తూ, ప్రభుత్వ అనుమతి లేకుండా, ముందస్తు సమాచారం ఇవ్వకుండా రూ.54,88,87,043 కోట్లను యూకేకు చెందిన 'ఫార్ముల ఈ ఆపరేషన్స్ లిమిటెడ్' (ఎఫ్ఈఓ) కంపెనీకి హిమాయత్‌నగర్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు నుంచి బదిలీ చేయించారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

# భూభారతిపై చర్చించకుండా అడ్డు




2వ పేజీలో...

## బిఆర్ఎస్ సభ్యుల తీరు దారుణం ప్రజలు బుద్ధి చెప్పినా మారని వైఖరి మండిపడ్డ మంత్రి పొంగులేటి

హైదరాబాద్,డిసెంబర్20 : గతంలో చేసిన తప్పులను సరిదిద్దుకోకుండా భారాస సభ్యులు వక్రబుద్ధితో వ్యవహరిస్తున్నారని తెలంగాణ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. శాసనసభలో భూ భారతి బిల్లుపై చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ఫార్ములా ఈ-రేసు అంశంపై చర్చకు భారాస సభ్యులు పట్టుబట్టడంతో పాటు స్పీకర్ పోడియం వైపు దూసుకెళ్లేందుకు యత్నించారు. ఈ క్రమంలో వారి ఆందోళనల మధ్యే భూ భారతి బిల్లుపై పొంగులేటి తన ప్రసంగాన్ని కొనసాగించారు.'భారాస సభ్యులు భూ భారతి బిల్లును ఆమోదించకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. వారి తీరు సభ్యసమాజం సిగ్గుపడేలా ఉంది. సభలో గూండాగిరి, దౌర్జన్యం, రౌడీయిజం లేకుండా స్పీకర్ చర్యలు చేపట్టాలి. భారాస హయాంలో తీసుకొచ్చిన 'ధరణి' పోర్టల్ తప్పులతడకగా ఉందని కేసీఆర్‌కు తెలుసు. ఆయన 80వేల పుస్తకాలు చదివారు.

2వ పేజీలో...



## మానవ తప్పిదం వల్లే కూలిన

# హెలీకాప్టర్

## బిపిన్ రావత్ మృతిపై రిపోర్టు

న్యూఢిల్లీ, డిసెంబర్ 20 : త్రివిధ దళాధిపతి జనరల్ బిపిన్ రావత్ ప్రయాణిస్తున్న ఎంఐ 17 వీ5 హెలికాప్టర్ 2021 డిసెంబర్ 8వ తేదీన ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఆ ఘటనలో మొత్తం 12 మంది మరణించారు. బిపిన్ రావత్ భార్య మధులిక రావత్ కూడా ఆ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. తమిళనాడులోని కూనూరులో ఆ ఘటన జరిగింది. ఆ ప్రమాదం పట్ల రక్షణశాఖ స్థాయి సంఘం కమిటీ నివేదికను తయారు చేసింది. ఆ నివేదికను గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. మానవ తప్పిదం వల్ల ఎంఐ-17 హెలికాప్టర్ కూలినట్లు రిపోర్టులో వెల్లడించారు. 2017 నుంచి 2022 వరకు భారతీయ వైమానిక దళానికి చెందిన 34 ప్రమాదాలు జరిగినట్లు స్టాండింగ్ కమిటీ రిపోర్టులో పేర్కొన్నారు. ఇక 2021-2022లో జరిగిన 9 ప్రమాదాల్లో.. డిసెంబర్ 8వ తేదీన మానవ ప్రమాదం వల్ల ప్రమాదం జరిగినట్లు తెలిపారు.





2వ పేజీలో...

## కొత్త ఏడాదికి కమలానికి

# కొత్త అధ్యక్షుడు

హైదరాబాద్, డిసెంబర్ 20,: తెలంగాణ రాష్ట్ర బీజేపీకి కొత్త అధ్యక్షుడు ఎవరన్న దానిపై పార్టీ వర్గాల్లో నెలకొన్న ఉత్కం ఠకు త్వరలోనే తెరపడనుంది. పార్టీ జాతీయ నాయకత్వం.. సంక్రాంతి కల్లా రాష్ట్రానికి అధ్యక్షుడిని నియమించను న్నట్లు తెలుస్తోంది. అయితే అంతర్గత చర్చల్లో రోజుకో సీనియర్ నేత పేరు తెరపైకి వస్తున్నా.. ఎంపీగా ఉన్న బీసీ నేతకు ఎక్కువ అవకాశాలు న్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒకవేళ సమీకరణాలు మారితే మాత్రం అనూహ్యంగా కొత్త నేతకూ అవకాశం దక్కవచ్చని పార్టీ వర్గాలు అంటున్నాయి.



2వ పేజీలో...


## ప్రజాస్వామ్యంలో ఎన్నికల ఖర్చు కూడా

# ఒక ఖర్చేనా?

# అక్రమ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు

ఆసిఫాబాద్ : ప్రభుత్వం నిషేధిత అక్రమ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు శుక్రవారం హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా జూన్ నెల నుంచి ఇప్పటి వరకు 44 గుట్కా కేసులకు గానూ 59 మందిని అరెస్టు చేసి రూ.38 లక్షల 38 వేల విలువ గల గుట్కా రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. ఇసుక, రేషన్ బియ్యంతో పాటు గంజాయి అక్రమ రవాణా పై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఉందని, ఇందుకోసం సరిహద్దు వెంట చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. అక్రమ రవాణా చేసేవారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని, అక్రమ రవాణాకు సహకరించే సిబ్బంది పైన శాఖాపరమైన చర్యలు ఉ ంటాయని ఎస్పీ హెచ్చరించారు.

# కొత్త ఏడాదికి కమలానికి కొత్త అధ్యక్షుడు



తెలంగాణలో ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలన్న పట్టుదలతో ఉన్న బీజేపీ జాతీయ నాయకత్వం మదిలో ఏముందో రాష్ట్రంలోని కీలక నేతలకు సైతం అంతు చిక్కడంలేదు. అధికార పీఠమే అంతిమ లక్ష్యమని, ఇందుకోసం అనుసరించే వ్యూహంలో వేసే ఎత్తుగడలు మాత్రం అనూహ్యంగా ఉండబోతున్నాయని బీజేపీ ముఖ్యనేత ఒకరు తెలిపారు. పార్టీలో కొంతమంది సీనియర్ నేతల మధ్య అంతర్గత విభేదాలున్నాయి. పాత, కొత్త నేతల పంచాయతీలతో రాష్ట్ర పార్టీ వ్యవహారాలు నాలుగు స్తంభాలాటగా మారాయన్న విషయం అధినాయకత్వం దృష్టికి కూడా వెళ్లిందంట. తాము అధికారంలోకి రావాలంటే ముందు పార్టీలో సమన్వయం అవసరమని భావిస్తున్న పార్టీ పెద్దలు.. ఆ దిశగా కొత్త అధ్యక్షుడికి బాధ్యతలు కట్టబెట్టాలని భావిస్తున్నారంట.అన్ని సవాళ్లను ఎదుర్కొని పార్టీని అధికారంలోకి తీసుకురాగలిగే నేతకే ఢిల్లీ పెద్దలు పట్టం కట్టబోతోతున్నారంట.. పోరాట పటిమ, సమన్వయం చేసుకునే సమర్థతతోపాటు వయసును కూడా ప్రామాణికంగా తీసుకునే అవకాశం ఎక్కువగా ఉందంటున్నారు. ఇందుకోసం ఇప్పటికే ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు పలువురు సీనియర్ నేతల నుంచి అభిప్రాయాలు తీసుకున్న పార్టీ అధిష్ఠానం.. తాజాగా మరోసారి కొంతమంది ముఖ్యుల నుంచి అభిప్రాయాలు తీసుకుందని పార్టీవర్గాలు వెల్లడించాయి.మరోవైపు సంస్థాగత ఎన్నికలకు సంబంధించి బీజేపీ ఇప్పటికే కసరత్తు ముమ్మరం చేసింది. గత నెల 25 నుంచి ఈ ప్రక్రియను మొదలు పెట్టింది. కాగా ఈనెల 15 లోపు బూత్ కమిటీ ఎన్నికలు పూర్తి చేయాలని చూస్తోంది. అందుకు పార్టీ హైకమాండ్ ఇప్పటికే దిశానిర్దేశం చేసింది. 15 నుంచి 20 వరకు మండల కమిటీలు కంప్లీట్ చేయాలని చూస్తోంది. ఈ ప్రక్రియ అనంతరం రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు వెళ్లేందుకు నాయకత్వం సిద్ధం అవుతోంది. ఇప్పటికే పార్టీ బూత్ ల వారీగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి వరుసగా వర్క్‌షాప్‌లు నిర్వహించింది. గ్రౌండ్ నుంచి పార్టీని స్ట్రాంగ్ చేయడాంతో పాటు,. సంస్థాగత ఎన్నికల నిర్వహణ, సభ్యత్వాలు, యాక్టివ్ మెంబర్ షిప్ అంశాలపైనా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసింది.ఇక సంస్థాగత ఎన్నికల్లో భాగంగా ఇప్పటికే జాతీయ, రాష్ట్ర సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారులను, జిల్లాల వారీగా ఇంచార్జ్‌లను హైకమాండ్ నియమించింది. జాతీయ సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా తెలంగాణకు చెందిన రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ను, రాష్ట్ర సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణను నియమించింది. వారు ఇప్పటికే సంస్థాగతంగా ఎన్నికలకు కసరత్తు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడితో పాటు జాతీయ అధ్యక్షుడు ఎవరవుతారనే ఉత్కంఠ కాషాయ శ్రేణుల్లో నెలకొంది. స్టేట్ ప్రెసిడెంట్ కోసం చాలా మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు రేసులో ఉన్నారు. ఎంపీల్లో రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్, డీకే అరుణ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అలాగే ఎమ్మెల్యేల్లో రాజాసింగ్, పాయల్ శంకర్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఇప్పటికే కొంతమంది నేతలు పార్టీ హైకమాండ్ ఆశీస్సులు పొందాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్టుగా తెలుస్తోంది.

అయితే పార్టీ అధ్యక్షుడు ఎవరనే దానిపై అధిష్టానం ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. దీంతో హైకమాండ్ నిర్ణయానికి అనుగుణంగానే సంస్థాగత ఎన్నికలు జరిగుతున్నాయనే చర్చ ఆ పార్టీలో జరుగుతోంది. పార్టీ డిసైడ్ చేసిన నేతకే మద్దతు తెలిపి లాంఛనంగా ఎన్నుకుంటారనే టాక్ సైతం వినిపిస్తోంది. అధ్యక్షుడు ఎవరనే నిర్ణయం జరిగిపోవడంతో.. ఇక ఆ పేరు చుట్టూనే ఎన్నిక హడావుడి కొనసాగనుంది. అభ్యర్థి ఈటల రాజేందరే అంటున్నారు. అయితే పార్టీ డిసైడ్ చేసింది ఎవరిని అనేది కాషాయశ్రేణుల్లో సస్పెన్స్‌గా మారిందంట.

# ప్రజాస్వామ్యంలో ఎన్నికల ఖర్చు కూడా ఒక ఖర్చేనా?

**మొదటిపేజీ తరువాయి...**

**ఢిల్లీ,:** ఎన్నికలనేవి ప్రజాస్వామ్యంలో పండుగ వంటివి. పండగ ఖర్చును చూసి ఎవరూ భయపడరు. ఉన్నవాడు లేని వాడు అంతా తమకు ఉన్న దాంట్లో పండగ చేసుకుంటారు. అలాంటి ప్రజాస్వామ్య పండుగకు ప్రభుత్వం చేసే ఖర్చును బూచీగా చూపించి మోడీ సర్కార్ జమిలీ ఎన్నికలను ముందుకు తెచ్చింది. నిజానికి ఖర్చు మాట పైకి చెబున్నది. లోగుట్టు వేరే. ప్రపంచంలో ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థలో ఎన్నికల ఖర్చు కూడా ఒక ఖర్చేనా అనిపిస్తుంది సామాన్యుడికి సైతం. ఎన్నికల ఖర్చు ఆదా అంటే.. అది ఎన్నికల నిర్వహణ ఖర్చు ఆదానా లేక రాజకీయ పార్టీలు పెట్టే ఖర్చులు తగ్గించుకునేందుకా! లోక్ సభ ఎన్నికలు ఒక సారి, అసెంబ్లీ ఎన్నికలు ఒక సారి వస్తే.. రెండు సార్లు నేతలు ఓటుకు నోటు ఇవ్వాలి, ప్రచారానికి భారీగా ఖర్చు పెట్టాలి, మందు ముక్కకు ఖర్చు పెట్టాలి.. అదే ఒకేసారి ఎన్నికలు వచ్చేస్తే ఖర్చులో ఖర్చు తగ్గిపోతుంది! అసెంబ్లీ ఎన్నికలకు, లోక్ సభ ఎన్నికలకు రెండు సార్లు నోటు ఇవ్వాల్సిన పని ఉండదు, ఇక ప్రచార ఖర్చు అయితే మరింతగా తగ్గిపోతుంది! బహుశా నేతలకు ఒకేసారి ఖర్చు చేసి ఐదేళ్ల పాటు ఇష్టానుసారం వ్యవహరించుకోవడానికే ఈ జమిలి ఎన్నికల ఆలోచన కాబోలు! అయితే ఈ మాత్రం ఆలోచన, ఈ మాత్రం జ్ఞానం అమెరికా వంటి దేశానికి ఎందుకు లేదో మరి. అక్కడి ప్రతి నాలుగేళ్లకూ ఒకసారి ఎన్నికలు పెట్టుకున్నారు. శతాబ్దాల నుంచి అలాగే కొనసాగిస్తూ ఉన్నారు! మన దగ్గర ప్రధానికి



అవకాశం ఐదేళ్లు, ముఖ్యమంత్రికి అవకాశం ఐదేళ్లు.. అన్ని ప్రజాస్వామ్య బద్ధ పదవులకూ ఐదేళ్ల కాలాన్ని ఇచ్చింది భారతరాజ్యాంగం. అమెరికాలో మరీ నాలుగేళ్లే అవకాశం. ఐదేళ్లతో పోలిస్తే నాలుగేళ్లు ఒక ఏడాది ముందుగానే గడిచిపోతాయి. సర్దుకోవడానికి ఏడాది పడుతుంది, చివరి ఏడాది ఎన్నికల ఏడాది. మధ్యలో మిగిలింది రెండేళ్ల సమయమే.. అయితే ఏ అమెరికన్ ప్రెసిడెంట్ కూడా నాలుగేళ్లు మరీ తక్కువ కాలం, దాన్ని ఐదేళ్లు చేయాలనో, ఆరేళ్లు చేయాలనో వాదించలేదు! అలా తమ పదవీ కాలాన్ని పెంచుకునే ప్రయత్నాలనూ చేయలేదు! ఎన్నికల ఖర్చు గురించి తెగ బాధపడిపోతూ ఇప్పుడు భారత ప్రభుత్వం ఒక దేశం ఒక ఎన్నికలు అంటూ వాదిస్తూ ఉంది. అయితే ఏదైనా 'ఒకే' అనేది భారత్‌కు వర్తింపచేయటం చాలా కష్టం. అసలు కుదరదు. ఎందుకంటే మనది భిన్నత్వం! భిన్నత్వంలో ఏకత్వమే భారత ప్రజాస్వామ్యానికి ఊపిరి పోస్తూ వచ్చింది. అయితే మరీ ముఖ్యంగా 2014 నుంచి ఒకటే ఒకటే.. అనే మాట బాగా వినిపిస్తూ ఉంది. ఒకటే భాష, ఒకటే మతం, ఒకటే పౌరసత్వం, ఒకటే ఎన్నిక.. ఇలాంటి వాదనలు ముఖ్యమైన పదవుల్లోని వారి నుంచి వినిపిస్తూ ఉన్నాయి. ఒక్కక్కటిగా సాధించుకుంటూ ఉన్నారు! మరి ఇప్పుడు ఒకేసారి ఎన్నికలు జరిగిపోతే ఆ తర్వాత ఐదేళ్లు ఇక ఏం చేసినా అడిగే వారు ఉండరనా! మొన్నటి వరకూ మోడీజీకి చాలా కష్టం ఉండేది. కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలంటే కర్ణాటక చుట్టూ నెల రోజుల పాటు తిరగాలి, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలంటే మహారాష్ట్ర కు తనే సీఎం అభ్యర్థిని అన్నట్టుగా ప్రచారం చేయాలి.. ఇలా దేశంలో ఎక్కడ అసెంబ్లీ ఎన్నికలు వచ్చినా.. ప్రధానిగా కన్నా.. ఆ రాష్ట్రానికి తనే సీఎం క్యాండిడేట్ అన్నట్టుగా మోడీ ప్రచారం చేసి పెట్టే వాళ్లు! మరి ఈ ఇబ్బంది వద్దనే.. ఒక దేశంలో అన్ని రాష్ట్రాలకూ, అన్ని లోక్ సభస్థానాలకూ ఎన్నికలు జరిగేస్తే? ఆ తర్వాత మోడీకి ఇలా ముఖ్యమంత్రి అభ్యర్థి తరహాలో ప్రచారం చేయాల్సిన అవసరం తప్పుతుంది! ఇక ఆయన ఎంచక్కా ప్రధానిగా తన పనుల్లో మునిగిపోవచ్చు. అలాగే యూపీ అసెంబ్లీ ఎన్నికలంటే పెట్రో ధరలను పెంచకుండా కొన్నాళ్లు ఓపిక పట్టే వారు, ఎన్నికల షెడ్యూల్ వచ్చిన రోజు నుంచి పోలింగ్ ముగిసే రోజు వరకూ ధరల హెచ్చులు ఉండేవి కావు. అలాగే కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలున్నప్పుడు కొన్ని ప్రజాకర్షక పథకాలు ఉండేవి. ఇక వాటి అవసరం కూడా ఉండదు. ఎలాగూ దేశమంతా ఐదేళ్లకు ఒకసారి అన్ని ఎన్నికలూ అయిపోతాయి కాబట్టి? ఇక ఆ రెన్నాళ్లూ ప్రజాకర్షక పథకాలు అమలు చేస్తే చాలు, ఆ తర్వాత ఐదేళ్లూ ఆడింది ఆట, పాడింది పాట! కార్పొరేట్లకు వంత పాడుకోవచ్చు , సామాన్య ప్రజలు మరో ఐదేళ్ల వరకు సైలెంట్‌గా మూలనపడి ఉంటారు.

# భూభారతి బిల్లుకు శాసనసభ ఆమోదం

**మొదటిపేజీ తరువాయి...**

బిల్లుపై చర్చించాలని, ఇది రైతులకు సంబంధించినదని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పదేపదే సూచించారు. భూముల అన్యాక్రాంతం, లక్షల కోట్ల అవినీతి జరిందని డిప్యూటి సిఎం భట్టి, మంత్రి పొంగులేటి ప్రకటించినా ఎందుకు సిబిఐ విచారణకు ఆదేశించలేదని బిజెపి నేతమహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. ఈ క్రమంలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు సహనం కోల్పోయి స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల దారుణంగా వ్యవహరించారని అన్నారు. అమర్యాదగా ప్రవర్తించి సభాపతిపైనే పేపర్లు విసిరారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాసనసభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రతిపక్షం వ్యవహార శైలి, ధరణి పోర్టల్, కేసీఆర్, ఫార్ములా-ఈ కార్ రేసుపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన విషయాలు బయటపెట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తనపై దారుణంగా ప్రవర్తించినా స్పీకర్ గడ్డం ప్రసాద్ మాత్రం సహనాన్ని ప్రదర్శించారని ఆయన అన్నారు. ప్రతిపక్షం అహంభావంతో వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' మాత్రం రైతులను తమ భూములకు దూరం చేసింది. 2010లో ఒడిశా కూడా ఇదే ధరణి విధానాన్ని తీసుకొస్తే.. ఒడిశా ప్రభుత్వం తప్పు చేసిందని ఎన్ఐసీ, కాగ్ సూచించాయి. అనుభవం లేని ఐ అండ్ ఎల్ఎఫ్ఎస్ సంస్థకు అప్పగించొద్దని హెచ్చరించింది. తెలంగాణ ప్రభుత్వం మాత్రం యువరాజుకు అత్యంత సన్నిహితుడైన గాదె శ్రీధర్‌రాజు కంపెనీకి ధరణి పోర్టల్ నిర్వహణను అప్పగించారు. క్రిమినల్ కేసుల్లో ఇరుక్కున్న సంస్థలను ఐఎల్ అండ్ ఎల్ఎఫ్ఎస్ సంస్థ టేకోవర్ చేసుకుంది. అవకతవకలకు పాల్పడిన సంస్థకు ధరణి పోర్టల్ బాధ్యతను అప్పగించారు. ధరణి టెండర్ దక్కగానే ఈ సంస్థ పేరు, యాజమాన్యం మారింది. ఫాల్కన్ హెచ్‌బీ అనే ఫిలిప్పీన్ కంపెనీ, తర్వాత సింగపూర్ కంపెనీ ఇందులోకి వచ్చాయి. 50 లక్షల మంది రైతులు, వారి భూముల వివరాలను ఈ సంస్థ చేతిలో పెట్టారు. ట్యాక్స్ హెవెన్ దేశాల కంపెనీల చేతిలో మన ధరణి పోర్టల్ పెట్టారు. ఫిలిప్పీన్స్, సింగపూర్, కెమెన్ హైలాండ్స్, వర్జిన్ ఐలాండ్ మీదుగా ధరణి పోర్టల్ తిరిగింది. పోర్టల్ నిర్వహణ ఏ కంపెనీ చేతిలోకి వెళ్లినా.. సీఈవోగా గాదె శ్రీధర్‌రాజే ఉన్నారు' అని సీఎం వివరించారు. సీఎం ప్రసంగం తర్వాత భూ భారతి బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. విపక్ష పార్టీ అహంభావంతో అహంకారంతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సభా మర్యాదలను ఉల్లంఘించి సభాపతిపైనే దాడి చేస్తామన్న ధోరణిలో చర్చను అడ్డుకోవాలని ప్రయత్నించిందన్నారు. 'రెచ్చగొట్టడం ద్వారా భూ భారతి బిల్లుపై చర్చను పక్కదోవ పట్టించాలని ప్రయత్నించినా.. చాలా ఓర్పుతో సభాపతి వ్యవహరించారు. ఏ మాత్రం సహనం కోల్పోకుండా.. వాళ్లంతట వాళ్లే సహనం చచ్చిపోయి సహకరించాల్సిన పరిస్థితి కల్పించి సభను ముందుకు నడిపించారు. తెలంగాణ రైతాంగానికి ఉపయోగపడే కీలకమైన, ముఖ్యమైన బిల్లుపై చర్చ జరిగే విధంగా కృషి చేసిన సభాపతిని అభినందిస్తున్నా' అని సీఎం తెలిపారు. అద్భుతమంటూ ధరణి పోర్టల్ తీసుకొచ్చారని, ధరణి గురించి గత ప్రభుత్వం ఎన్నో గొప్పలు చెప్పిందని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి పోర్టల్ ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారని, కానీ వాస్తవాలు మరోలా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఆ పోర్టల్‌ను కేసీఆర్ కనిపెట్టలేదని, 2010లోనే ఒడిశా ప్రభుత్వం ఈ-ధరణిని తీసుకొచ్చిందని సీఎం వెల్లడించారు. ఒడిశా తెచ్చిన ధరణిలో లోపాలు ఉన్నాయని కాగ్ చెప్పిందని, కాగ్ తప్పుబట్టిన ధరణిని తెలంగాణలో ఎందుకు పెట్టారని అసెంబ్లీ వేదికగా కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ తనకంటే గొప్పోళ్లు లేరని అనుకుంటారని, అందుకే ఆయన అలా ప్రవర్తిస్తారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కేటీఆర్‌కు అత్యంత సన్నిహితులకే ధరణి టెండర్లు కేటాయించారు. సత్యం రామలింగరాజు సంస్థలతో ఉన్న బంధంతోనే ధరణి పోర్టల్ తీసుకొచ్చారు. ధరణి నిర్వహణలో మన రాష్ట్ర పౌరులు ఎవరూ లేరు. కనీసం పక్క రాష్ట్రాలకు చెందిన వారూ లేరు. టీఎస్‌టీఎస్ ఆధ్వర్యంలోనే ధరణి టెండర్లు వేశారు. ఐటీ శాఖ పరిధిలోనే టీఎస్‌టీఎస్ ఉంటుంది. ఆర్థిక నేరాలు చేసిన కంపెనీల ద్వారా డేటాను దేశం దాటించారు. ప్రజలను మోసం చేసి సమాచారాన్ని క్రిమినల్స్‌కు అందించారు. ఈ నేరాలకు ఏం శిక్ష విధించాలో తెలియాలంటే చట్టాలన్నీ చదవాలి. ధరణిలోకి డజన్ల కొద్దీ కంపెనీలు ఎందుకు వచ్చాయి?. మన భూముల సమాచారం మొత్తం విదేశాల్లో ఉంది. రెవెన్యూ శాఖ, సీఎం దగ్గర ఉండాల్సిన సమాచారం విదేశాలకు వెళ్లింది. ఇన్ని అవకతవకలు ఉన్నా అద్భుతమంటూ ఎన్నికల్లో మాట్లాడారు. ఇవన్నీ మేము గత ఎన్నికల ముందే చెప్పాం. ధరణిలో మార్పులు చేయాలంటే ప్రభుత్వ అనుమతి ఉండాలి. నిబంధనలు ఉల్లంఘించి కంపెనీలు ఒప్పందం చేసుకున్నాయి. ధరణి పేరుతో వాళ్ల అరాచం, దుర్మార్గం చెప్పలేని స్థాయికి చేరింది. అనుమతి లేకుండా వ్యక్తిగత సమాచార సేకరణ నేరం. గాదె శ్రీధర్‌రావు ద్వారా విదేశాలకు సమాచారం పంపించారు. వాళ్లు ఒక్క క్లిక్ కొడితే సమాచారం మొత్తం నాశనమవుతుంది. మన దగ్గర ఉన్న సర్వర్లూ క్రాష్ అవుతాయి. అందుకే విచారణకు ఇవ్వడంపై ఇంతకాలం ఆలోచన చేశాం. విదేశాలకు వెళ్లి వివరాలు ఇవ్వాలని కోరినా సహకరించలేదన్నారు.

# బిఆర్ఎస్‌ది కచరా గవర్నమెంట్

**ధరణిని వారి కుటుంబం కోసం తెచ్చారు**
**భూములపై ఆడిటింగ్ చేయాలన్న పట్టించుకోలే**
**అసెంబ్లీలో బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ అక్బరుద్దీన్**

హైదరాబాద్,డి: ధరణి ఓ కుటుంబం కోసం తెచ్చిందని, దాంతో ప్రజలు ఎలాంటి లబ్ది పొందలేదని ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఫార్ములా ఈ-రేసు అంశంపై చర్చకు భారాస సభ్యులు పట్టుబట్టడంతో పాటు స్పీకర్ పోడియం వైపు దూసుకెళ్లేందుకు యత్నించడంతో సభలో కాసేపు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. భారాస సభ్యుల తీరును ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ తప్పుబట్టారు. ఈ రోజు సభలో జరిగింది పదేళ్ల భారాస పాలనను తెలియజేస్తోందని వ్యాఖ్యానించారు. సభ్యులు ప్రజల సమస్యలు ప్రస్తావించేందుకు సభకు వస్తారని.. ఇలా ఆందోళన చేసేందుకు కాదన్నారు. పదేళ్ల భారాస పాలన.. కచరా గవర్నెన్స్ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'ఇవాళ సభలో జరిగింది భారాస సంస్కృతికి నిదర్శనం. భారాస సభ్యులకు కేసీఆర్ బోధించింది ఇదేనా? ధరణి.. ఒక కుటుంబం కోసం.. ఒక పార్టీ కోసమే తెచ్చారు. భూముల ఆడిటింగ్ జరగాలని పదేళుగా డిమాండ్ చేస్తున్నా. నా డిమాండ్‌ను భారాస ఏనాడూ పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా భూముల ఆడిటింగ్ చేయాలి' అని అక్బరుద్దీన్ కోరారు. సభలో చర్చ కొనసాగుతుండగానే భారాస సభ్యులు వాకౌట్ చేశారు. సభలో భారాస సభ్యుల తీరు ఏమాత్రం బాగోలేదని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. భారాస నేతలు పదేళ్ల పాటు తెలంగాణ ప్రజల గొంతు నొక్కేశారని మండిపడ్డారు. 'మా గొంతు నొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు? తప్పుడు కేసు పెట్టారని కేటీఆర్ భావిస్తే నిరాహార దీక్ష చేయవచ్చు కదా?అలా చేస్తే కనీసం సానుభూతి అయినా వస్తుంది' అని కూనంనేని అన్నారు.

# భారత్‌లోనే అత్యంత కాలుష్య నగరంగా నిలిచిన ఢిల్లీ

**మొదటిపేజీ తరువాయి...**

న్యూఢిల్లీ : భారత్‌లోనే అత్యంత కలుషిత నగరంగా దేశ రాజధాని ఢిల్లీ నిలిచినట్లు అధికారిక డేటా తెలిపింది. ఢిల్లీలో శుక్రవారం ఉదయం కూడా వాయు నాణ్యతా సూచీ (ఎక్యూఐ) పేలవమైన కేటగిరీలోనే కొనసాగింది. గత ఐదు రోజుల నుండి ఢిల్లీలో ఎక్యూఐ పేలవంగానే కొనసాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం ఉదయం 24 గంటల సగటు వాయు నాణ్యతా సూచి 433గా నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) తెలిపింది. ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) సూచించిన పరిమితి కన్నా 17 రెట్లు ఎక్కువగా ఉందని వెల్లడించింది. సిపిసిబి ప్రకారం.. ఢిల్లీలో పిఎం2.5 ( ప్రధాన కాలుష్య కారకం) స్థాయి గురువారం ఉదయం 8.00గంటలకు క్యూబిక్ మీటరుకు 255.3 మైక్రో గ్రాములుగా ఉంది. ఇది డబ్ల్యుహెచ్ఒ సూచించిన 15 మైక్రోగ్రాముల పరిమితి కన్నా 17.02 రెట్లు ఎక్కువ. ఈ కాలుష్యం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వృద్ధులు, చిన్నారులతో పాటు ప్రజల్లో ఊపిరితిత్తుల వ్యాధులతో పాటు శ్వాసకోశ ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# హైకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్

**మొదటిపేజీ తరువాయి...**

ఈ మేరకు ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఇతరులపై కేసు నమోదు చేశారు. ఐసీపీ (బీఎన్ఎస్) 13(1)(ఏ), 13(2), సీపీయాక్ట్ 409, 120 (బీ) సెక్షన్స్ కింద అభియోగాలు మోపారు. ఈ మేరకు నాంపల్లి ఏసీబీ కోర్టుకు ఏసీబీ అధికారులు వివరణ ఇచ్చారు. రూ.10 కోట్లకు మించి బదిలీ జరిగితే ప్రభుత్వం, ఆర్థికశాఖ అనుమతి అవసరమని, సీజన్ 10 ఫార్ములా ఈ రేసింగ్‌కు స్పాన్సర్స్ లేక పోవడంతో హెచ్ఎండీఏ నిధులు మళ్లించారని, దీంతో విదేశీ కంపెనీకి చెల్లింపులతో హెచ్ఎండీఏకు అదనపు పన్ను భారమైందని దానకిశోర్ ఫిర్యాదులో పేర్కొన్నారు.

# భూభారతిపై చర్చించకుండా అడ్డు

**మొదటిపేజీ తరువాయి...**

పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించి ధరణి పోర్టల్ రూపొందించారని అనుకునేవాళ్లం. ఆ చట్టానికి మూడేళ్లకే వందేళ్లు నిండాయి. ఇంది రమ్మ రాజ్యంలో 1971లో చేసిన చట్టం.. 49 ఏళ్లుగా ప్రజల్లో ఉంది. భూ భారతి బిల్లుకు సంబంధించి భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అనేక సూచనలు ఇచ్చారు. ఈ బిల్లు సభలో ప్రవేశపెట్టినప్పుడు ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా సూచనలు చేస్తారని ఆశించాం. అవి చట్టంలో పొందుపరచాలనిభావించాం. కేసీఆర్ రాలేదు.. సభలో ఉన్నవాళ్లు ఈరకంగాగొడవ చేస్తున్నారు.భారాస చిల్లరవేషాలను ప్రజలు హర్షించరు' అని పొంగులేటి వ్యాఖ్యానించారు. అంతకుము ందు హరీశ్‌రావు తీరుపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారాస సభ్యుల ఆందోళన సందర్భంగా స్పీకర్ మాట్లాడారు. 'హరీశ్‌రావు తీరు రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేసేలా ఉంది. సభను తప్పుదోవ పట్టించడం సరికాదు. భూ భారతి ముఖ్యమైన బిల్లు. ప్రజలకు సంబంధించిన బిల్లులపై చర్చల సమయంలో ఇలా ప్రవర్తించడం సరికాదు. ఈ బిల్లు ఇష్టం లేదా? రైతులకు సాయం చేయడం ఇష్టం లేదా?'అని స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వివేకానంద రెసిడెసియల్ స్కూల్ 42వ వార్షికోత్సవం



**కరీంనగర్,జననినాదం:** స్థానిక జగిత్యాల రోడ్ లో గల వివేకానంద రెసిడెన్షియల్ (సీ. బి. యస్. ఇ) ) పాఠశాలలో 42వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా శ్రీచాహత్ వాజ్పేయి మున్సిపల్ కమిషనర్ కరీంనగర్, డాక్టర్. రఘురామన్, కరీంనగర్, డాక్టర్ గంద్ర లక్ష్మణరావు గారు రిటైర్డ్ ప్రొఫెసర్ శాతవాహన యూనివర్సిటీ కరీంనగర్, పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్. కొండలరావు వెలిదాల, పాఠశాల చైర్మన్ శ్రీ. డాక్టర్ సుధాకర్ రావు పోల్సాని డైరెక్టర్ అకాడమిక్ శ్రీమతి. డాక్టర్. టి. లలితా కుమారి , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి. రేణుక బలివాడ కార్యక్రమంలో పాల్గొన్నారు.విద్యా వ్యవస్థలో ప్రముఖ పాత్ర వహిస్తున్న విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను, తల్లిదండ్రులు పోషిస్తున్న పాత్ర అనిర్వచనీయమని కొనియాడారు.భారతదేశంలోని రాష్ట్రాల వారీగా వివిధ కళలను "కళా స్మృతులు" అనే నేపథ్యంతో విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక నృత్య ప్రదర్శనల రూపంలో అలరించారు. అందులో భాగంగా బీహూ, బాంగ్ర తెలంగాణ జానపద కళారూపాలు, వివిధ రకాల నృత్య ప్రదర్శనలు అందరినీ మంత్రముగ్ధుల్ని చేశాయి. పాఠశాల చైర్మన్ శ్రీ .డాక్టర్. సుధాకర్ పోల్సాని గారు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన విద్యార్థులకు సహకరించిన తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయుల బృందానికి అభినందనలు తెలియజేశారు.

జనని నాదం

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే గడువులోగా పూర్తి చేయాలి

• జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి20: ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఇంటింట సర్వే ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం రాజంపేట గ్రామపంచాయతీలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి దరఖాస్తుదారుల వివరాలను ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా



నమోదు చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో భాగంగా ప్రతి 500 ఇండ్లకు ఒక సర్వే అధికారిని నియమించడం జరిగిందని, నిర్ణీత గడువులోగా సర్వే ప్రక్రియను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివఅద్ధి అధికారి, సర్వే సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి మంచిర్యాల ప్రజల పాలాభిషేకం

జననినాదం,మంచిర్యాలజిల్లా ప్రతినిధి20:మంచిర్యాలను మున్సిపల్ కార్పొరేషన్ గా ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రజలు పాలభిషేకం చేశారు. రాష్ట్రంలో కొత్తగా రెండు మున్సిపల్ కార్పొరేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ నిర్ణయాన్ని అసెంబ్లీ లో మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. దీంతో ఈ మంచిర్యాల ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు. మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.



మంచిర్యాల పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఎంతో కృషి చేశారని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే ఈ నిర్ణయం పై పట్టణ ప్రజలు సీఎం, ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

♦ మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు సుజాయితీ ఖాన్

జననినాదం,కెరమెరి20:తమ సమస్యలు పరిష్కరించాలని గత వారం రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు సుజాయిత్ ఖాన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి అయన మాట్లాడారు. గత 18 ఏళ్లుగా సమగ్ర శిక్ష లో కాంట్రాక్టు పద్దతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని అన్నారు. 2023 లో సమ్మె చేస్తున్న సమయం లో ప్రతి పక్ష నేతగా ఉన్న ముఖ్యం మంత్రి, రెగ్యులర్ చేయడం, పే స్కేల్ ఇస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 488 లో పని చేస్తున్నట్లు పేర్కొన్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె తో విద్యా శాఖ పరిధిలోని పలు రకాల సేవలు నిలిచిపోయినట్టు తెలిపారు. ఉద్యోగులందరిని విద్యా శాఖలో విలీనం




చేయాలన్నారు. అప్పటివరకు ఉద్యోగభద్రత తో కూడిన పే స్కేల్ ఇవ్వాలన్నారు. ప్రతి ఉద్యోగికి జీవిత భీమా 10 లక్షలు, ఆరోగ్య భీమా 10లక్షలు సౌకర్యం కల్పించాలన్నారు. ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు పదవి విరమణ చేస్తున్న వారికీ 25లక్షలు ఇవ్వాలన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ రీ ఎంగేజ్ విధానాన్ని తీసేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే సమగ్ర ఉద్యోగుల తో చర్చలు జరిపి సమ్మె విరమకు కఅషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు సిడాం తిరుపతి,ప్రధాన కార్యదర్శి కుతుబద్దీన్, జావీద్ తదితరులు పాల్గన్నారు.

# పిఆర్‌టియు టిఎస్ సభ్యత్వానికి రాజీనామా

జననినాదం జైనూర్ 20: టీ ఎస్ పి ఆర్టీయు సభ్యత్వానికి జైనూర్ మండల కేంద్రంలో పలువురు ఆ సంఘ నాయకులు రాజీనామా జిల్లా లో చర్చనీయాంశంగా మారింది. శుక్రవారం మండల కేంద్రంలో టీ ఎస్ పీ ఆర్టియు ఆధ్వర్యంలో విలేకరుల తో సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు.టీ ఎస్ పీ ఆర్టియు లో సరైన ప్రాతినిత్యం లేని కారణంగా జైనూర్. కేరమెరి సిర్పూర్ (యు) లింగాపూర్ మండలాలకు చెందిన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తమప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు.రాజీనామా చేసిన వారిలో జైనూర్



మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, ఆత్రందత్తు, రాథోడ్ రవిందర్, సిర్పూర్-(యు) మండల అధ్యక్షుడు ప్రధానకార్యదర్శులు ఆడ, జంగు, యుర్వేత మోహన్,ఆడే ప్రకాష్,కె సోము, జాకు శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

జననినాదం,నిర్మల్ జిల్లా ప్రతినిధి 20: పండుగలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు.శుక్రవారం నిర్మల్ పట్టణంలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు ఎస్పీ అవినాష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఉపేందర్ రెడ్డి, డీఎస్పీ గంగా రెడ్డి పాల్గన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముందుగా క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే మతపరమైన, సాంస్కఅతిక పండుగ అని అన్నారు. ప్రతి ఏటా క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా వైభవంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ రోజు ఈ సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గనడం




చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అన్ని మతాల ప్రజలు మతసామరస్యాన్ని పాటిస్తూ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. అనంతరం సెమీ క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి అనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించాలి

♦ చిన్నారులకు బాలామఅతాన్ని తప్పక అందించాలి
♦ సూచికల బోర్డు తప్పనిసరి
♦ పరిసరాల పరిశుభ్రత పాటించాలి
♦ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**జననినాదం,నిర్మల్ జిల్లా ప్రతినిధి 20:** అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి ఆమె మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ప్రతి రోజూ చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు మౌలిక వసతులను మెరుగుపర్చాలన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, పిల్లలకు సురక్షితమైన, శుభ్రమైన వాతావరణం కల్పించాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం, పోషణ, విద్య పరంగా అవగాహన పెంచాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపడి, పిల్లల, గర్భిణుల అభివఅద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో న్యూట్రి గార్డెన్స్‌ను ఏర్పాటు చేసి పెంచిన ఆకు కూరలు, కూరగాయలను ఆహార పదార్థాల తయారీకి ఉపయోగించాలన్నారు. ప్రతి రోజూ కోడిగుడ్డు, ఇతర పోషకాహార పదార్థాలను అందించి రక్తహీనత పిల్లల ఎదుగుదల లోపం వంటి సమస్యలను నియంత్రించాలని సూచించారు. చిన్నారులకు క్రమం తప్పకుండా బాలామఅతాన్ని అందించాలని, ఏకరూప దుస్తులను అందజేయాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో సూచికల బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. పర్యవేక్షకులు అంగన్వాడీల నిర్వహణ తీరును పరిశీలించి నివేదికలను పంపాలన్నారు. చిన్నారుల హాజరు శాతం పెంచేందుకు చర్యలు చేపట్టాలని, మండలాల వారీగా అంగన్వాడీల్లో నిర్వహిస్తున్న న్యూట్రి గార్డెన్స్, సామ్, మామ్ తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్రమం తప్పకుండా చిన్నారుల ఎత్తు, బరువు వివరాలను నమోదు చేసి నివేదికలను అందజేయాలన్నారు. అంగన్వాడీల పరిసరాలలో నిరంతరం పరిశుభ్రతను పాటించాలన్నారు. సమావేశంలో సీడీపీవోలు నాగలక్ష్మి, నాగమణి, సరిత, సరోజిని, మండలాల అంగన్వాడీ పర్యవేక్షకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గన్నారు.

## అక్రమ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు

♦ జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

జననినాదం,ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి20: ప్రభుత్వం నిషేధిత అక్రమ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు శుక్రవారం హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా జూన్ నెల నుంచి ఇప్పటి వరకు 44 గుట్కా కేసులకు గానూ 59 మందిని అరెస్టు చేసి రూ.38 లక్షల 38 వేల విలువ గల గుట్కా రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. ఇసుక, రేషన్ బియ్యంతో పాటు గంజాయి అక్రమ రవాణా పై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఉందని, ఇందుకోసం



సరిహద్దు వెంట చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. అక్రమ రవాణా చేసేవారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని, అక్రమ రవాణాకు సహకరించే సిబ్బంది పైన శాఖాపరమైన చర్యలు ఉంటాయని ఎస్పీ హెచ్చరించారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ మండల అధ్యక్షుడిగా

### సేండే చందు ఎన్నిక

జననినాదం,కెరమెరి: మండలంలో ని ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడు గా సెండె చందు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులు గా మడావి సోము, కార్యవర్గ సభ్యులుగా మాణిక్ రావు, పుండ లీక్, సోము, ఉల్లాస్ తదితరులను



ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు గా ఎన్నికైన చందు మాట్లాడుతూ ఫీల్డ్అసిస్టెంట్ సమస్యల సాధనకు కృషి చేస్తానన్నారు.అనంతరం చందును కార్యవర్గ సభ్యులు అభినందించారు.

# ఉపాధి హామీ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

♦ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**జననినాదం,ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి 20:** జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరు, క్లస్టర్ల వారీగా పని దినాలు, చేపడుతున్న పనులు తదితర అంశాలపై కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జెడ్పీ సీఈఓ జితేందర్ రెడ్డి, డీఆర్డీఓ సాయన్న, ఎంపీడీఓలు, ఎంపీఓ, ఏపీడీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వనమహోత్సవం, మహిళా శక్తి ఉపాధి భరోసా, స్వచ్ఛభారత్ మిషన్, సోషల్ ఆడిట్ ల పై అన్ని మండలాల ఎంపీడీఓలను ఆయా మండలాల్లో సాధించిన లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. మండలాల పరిధిలో కిచెన్ గార్డెన్ కింద 95 ప్రభుత్వ పాఠశాలలో 13,527 కూరగాయల మొక్కలు నాటడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీలలో కిచెన్ గార్డెన్, న్యూట్రి గార్డెన్ కోసం స్థల సేకరణ చేయాలని సూచించారు. అలాగే నర్సరీలలో ఈత, ఖర్జూర మొత్తం 468 జీపీ లలో 9లక్షలు టార్గెట్ కాగా 5,04,500 మొక్కలు నాటామని,ఇంకా బ్యాలెన్స్ 3,95,500, క్యాటిల్ షెడ్ వర్క్స్ 340పనులకుగాను 232 పనులు మంజూరు కాగా 59 వర్క్ గ్రౌండ్ చేసినట్లు పేర్కొన్నారు. పొలంబాటలు



(రోడ్స్ టూ అగ్రికల్చర్ ఫీల్డ్స్) వర్క్స్ టార్గెట్ 59.5 కాగా మంజూరైనవి 200లలో 6 గ్రౌండింగ్, చెక్ డ్యామ్స్ పనులు టార్గెట్ 51 కాగా 85 మంజూరు చేయగా 5 గ్రౌండిగ్ తదితర అంశాలను తెలుసుకొని కూలంకుషంగా చర్చించారు. మిగిలిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో సాధించిన లక్ష్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇందులో ఆయా శాఖలఅధికారులు, సిబ్బంది తదితరులు పాల్గన్నారు.

# అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

**నిర్మల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన**

జననినాదం,నిర్మల్ జిల్లా ప్రతినిధి20: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని నిర్మల్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. స్థానిక మినీ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట అమిత్ షా చిత్రపటాన్ని చింపి నిరసన వ్యక్తం చేశారు. డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు మాట్లాడుతూ దళితుల వెనుకబాటుతనాన్ని, అంటరానితనాన్ని తీవ్రంగా ప్రశ్నించి, తన జీవితాన్ని బడుగు, బలహీన వర్గాలకు అంకితం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. అమిత్ షా అంబేద్కర్‌ను పలుచన చేస్తూ వ్యాఖ్యలు చేయడం, వాటిని ప్రధానమంత్రి మోడీ సమర్థించడం సరికాదని పేర్కొన్నారు.పట్టణ అధ్యక్షులు చిన్నూ మాట్లాడుతూ రాజ్యాంగ మార్పు అనేది బీజేపీ లక్ష్యం అని, అమిత్ షా అంబేద్కర్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. వెంటనే అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నిర్మల్, సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు సోమ భీమ్ రెడ్డి, అబ్దుల్ హాదీ, పట్టణ



అధ్యక్షులు నందేడపు చిన్ను, నిర్మల్, లక్ష్మణచంద మండల పార్టీ అధ్యక్షులు కుంట వేణుగోపాల్, వోడ్నాల రాజేశ్వర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సమర సింహారెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు రాకేష్, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు అర్షద్, దేవరకోట దేవస్థాన చైర్మన్ శ్రీనివాస్, నాయకులు మతీన్, జునైద్, పురపాలక సంఘం మాజీ ఉపాధ్యక్షులు వాజీద్ ఖాన్, నర్సారెడ్డి, అయ్యన్నగారి పోశెట్టి, కొంతం గణేష్, సభా కలీం, మజర్, భూరాజ్, రఫీ, గుల్లె రాజన్న, అడ్వా శ్రీకాంత్, నవీద్, తదితరులు పాల్గన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

జననినాదం,బెల్లంపల్లి20:ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల సర్వే కొనసాగుతుంది. ఇవాళ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ ఇండ్ల సర్వేను పరిశీలించారు. బెల్లంపల్లి మున్సిపాలిటీలోని 16,1,4,11,14,20 వార్డుల్లో ఇంటింటి సర్వే కొనసాగుతుంది. సర్వే ను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తనిఖీ చేశారు. ఇండ్ల సర్వే తీరుపై వార్డ్ ఆఫీసర్లకు పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను శ్రద్ధగా, ఎలాంటి తప్పులు లేకుండా చిత్తశుద్ధిగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్వేత, వార్డ్ కౌన్సిల్ సభ్యులు సూరం సంగీత, షేక్ ఆస్మా యూసుఫ్, ఎలిగేటి సుజాత



శ్రీనివాస్, గోశిక రమేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గన్నారు.

## విద్యార్థులు, మహిళలను వేధిస్తే కఠిన చర్యలు



**జననినాదం,లక్షెట్టిపేట20:** రామగుండము సిపి శ్రీనివాస్ ఆదేశాల ప్రకారం మంచిర్యాల జిల్లా షి టీమ్ మరియు మంచిర్యాల జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల ప్రకారం మహిళా సాధికారక హాబ్ వారు కలిసి సంయుక్తంగా మహాత్మా జ్యోతి బాపూలే తెలంగాణ వెనుకబడినతరగతుల సంక్షేమ రెసిడెన్సియల్ స్కూల్ అండ్ కాలేజ్ బాలుర లక్షెట్టిపెట్ లో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా షి టీమ్ సిబ్బంది మాట్లాడుతూ.జిల్లాలో ఉన్న షీ టీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా,ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఈవ్ టిజింగ్, T-SAFE అప్లికేషన్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్ మరియు సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి ,మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది అని మహిళలు,బాలబాలికలు, విద్యార్థిని విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుందని,తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు.ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే షీ టీమ్ నెంబర్ కు తెలపాలని, షీ టీమ్ పోలీసులు ద్వారా విద్యాసంస్థల వద్ద,రద్దీ ప్రదేశాల్లో సివిల్ డ్రస్ లలో నిత్యం తిరుగుతూ నిఘా ఉంటుంది అని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం లో మహిళా సాధికారక హబ్ జెండర్ స్పెషలిస్ట్ మౌనిక, ఫైనాన్షియల్ లిటరసీ లిప్సిక , భేటీ బచావో- భేటీ పడావో పథకం, పిసిపిఎన్ డీ టీ యాక్ట్ (గర్భస్థ శిశువు లింగనిర్ధరణ చట్టం) లింగ వివక్షత మరియూ లింగ సమానత్వం. బాల్యవివాహాల నిరోధక చట్టం, , హెల్ప్ లైన్ నెంబర్ చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, సీనియర్ సిటిజెన్ హెల్ప్ లైన్ నంబర్ 14567, పోక్సో ఆక్ట్, నేషనల్ ఎమర్జెన్సీ నెంబర్ 112, సుకన్య సమఅదియోజనా,మిషన్ వాత్సల్య, ఆడ పిల్లల ప్రాముఖ్యత గురించి , మహిళా సాధికారత,మొదలగు హెల్ప్ లైన్ నెంబర్లను వివరించారు ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షి టీమ్ సిబ్బంది కానిస్టేబుళ్లు శ్రావణ్ కుమార్, మహిళా కానిస్టేబుల్ జ్యోతి,కళాశాల ప్రిన్సిపాల్ , సిబ్బంది, విద్యార్థులు పాల్గన్నారు.

## ఏసుక్రీస్తు ప్రేమ క్షమ అందరూ కలిగి ఉండాలి

**మత సామరస్యానికి ప్రతీకగా ప్రెస్‌క్లబ్‌లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం అభినందనీయం**

**ఘనంగా ప్రెస్ క్లబ్ లో సపోస్ క్రిస్మస్ వేడుకలు**



**జననినాదం,నిజామాబాద్ 20:** ఏసుక్రీస్తు ప్రేమ క్షమ అందరూ కలిగి ఉండాలని, మత సామరస్యానికి ప్రతీకగా ప్రెస్ క్లబ్ లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం అభినందనీయం అని నుడా చైర్మన్ కేశ వేణు అన్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అంతడుపుల రామకఅష్ణ, బైరి శేఖర్, కోశాధికారి సందీప్, ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఆధ్వర్యంలో సపోస్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నుడా చైర్మన్ కేశ వేణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరాల రత్నాకర్, సి ఎస్ ఐ చర్చ్ ఫాస్టర్ ప్రకాష్, పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జకరియా ఆనంద్, ప్రధాన కార్యదర్శి డ్యానియల్, కోశాధికారి జాన్ బనియన్ పాల్గన్నారు. ఈ సందర్భంగా సిఎస్ఐ యూత్ సభ్యులు పాడిన యేసు క్రీస్తు జనన భక్తి గీతాలు అలరించాయి.అనంతరం కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ కేశ వేణు మాట్లాడుతూ.. సర్వ మానవాళి కొరకు ఏసుక్రీస్తు శుభవార్తని అందించారని అన్నారు. ఈ వేడుకలకు మమ్మల్ని ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. పాటలతో అలరించిన సీఎస్ఐ యూత్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ప్రెస్ క్లబ్ లో కుల మతాలకు అతీతంగా అన్ని పండగలతో పాటు క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు.సిఎస్ఐ ఫాస్టర్ ప్రకాష్ మాట్లాడుతూ.. ప్రెస్ క్లబ్ క్రిస్మస్ వేడుకలు జరిపించడం సంతోషం అన్నారు. ఏసుక్రీస్తు ప్రభువుల వారు సర్వ మానవాళి కొరకు ఈ లోకంలో అందరికి వచ్చి తన ప్రాణాలను అర్పించారని, తనను సిలువ పై వేదిస్తున్న వారిని సైతం ఓ ప్రభువా వీరు ఏమి చేయుచున్నారో వీరు ఎరుగరు గనుక వీరిని క్షమించమని ప్రాధేయపడిన గొప్ప మనసున్న ప్రభువు యేసుక్రీస్తు అని కొనియాడారు. ఆయన చూపించిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. జర్నలిస్టులు ప్రభుత్వాలు అందించే పథకాలను వార్తల ద్వారా ప్రజల వరకు చేరవేసి, ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతారన్నారు. జర్నలిస్టుల సేవలు మరువలేనివని గుర్తు చేశారు. ఏసుక్రీస్తు సర్వ మానవాళికి విలువలతో ఎలా జీవించాలో మార్గము చూపారని, నేనే మార్గమును, సత్యమును,జీవమును నన్ను అనుసరించుము అని యేసుప్రభు తెలిపారున్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామకఅష్ణ మాట్లాడుతూ.. ప్రెస్ క్లబ్ లో అన్ని మతాల పండగలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు.

## ముత్నూర్ లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శంకుస్థాపన

◆ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



జననినాదం,ఇంద్రవెల్లి,ఉట్నూర్ 20: ఇంద్రవెల్లి మండలం ముత్నూర్ గ్రామం లో నూతంగా నిర్మించిన తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ ను జిల్లా పాలనాధికారి రాజర్షి షా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ శోభా తో కలసి ప్రారంభించారు.ముత్నూర్ గ్రామస్తులు మేళతాళాలతో సాంప్రదాయ పద్ధతిలో జిల్లా పాలనాధికారి ని ఘనంగా స్వాగతం పలికారు.జిల్లా పాలనాధికారి రాజర్షి షా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ శోభ తో కలసి నూతనంగా నిర్మించిన తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ను ప్రారంభించి మాట్లాడుతూ ముత్నూర్ గ్రామాన్ని ఆరోగ్య గ్రామంగా తీర్చిదిద్దాలని, గ్రామస్తులకు అందుబాటులో బ్యాంక్ సేవలు చేరువయ్యాయని, ఈ సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే స్వయం సహాయక సంఘాలు బ్యాంక్ ల ద్వారా రుణాలు పొంది తిరిగి సకాలం లో కట్టాలని, ఈ సందర్భంగా 20 కోట్ల చెక్కును మహిళా సంఘాల గ్రూప్ లకు అందజేశారు.బ్యాంకు రుణాలు పై దళారులను నమ్మి మోసపోవద్దని, నేరుగా బ్యాంకర్లతో మాట్లాడి రుణాలు పొందాలని అన్నారు.తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ శోభ మాట్లాడుతూ ఇప్పుడు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక బ్రాంచీలు ఉన్నందున, కేంద్ర ప్రభుత్వం గ్రామీణ బ్యాంకులను అనుసంధానం చేసి ప్రతి రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంకు ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు శాఖలు, తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖలు కలిపి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్పు చేసే సమయంలో మన బ్యాంక్ సేవలు ఈ నెల 28 నుంచి 31 వరకు పూర్తిగా ఆగిపోనున్నాయని, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ అనగా ఫోన్ పే, గూగుల్ పే ఇంకా కొన్ని సేవలు పూర్తిగా పనిచేయవని తెలిపారు. మన బ్యాంక్ ఖాతాదారులు ముందుగా గమనించి 27 లోపు అత్యవసరమైన బ్యాంకింగ్ కార్యకలాపాలను నిర్వహించాలని, బ్యాంకు సేవలు తిరిగి 1వ తేదీ జనవరి 2025 నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా అన్ని రకాల సేవలు యధావిధిగా ఖాతాదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ మార్పు సమయంలో చింతిస్తూ రేపటి మెరుగైన సేవల కోసం ఈ మార్పుకు సహకరించాలని ఖాతాదారులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్ మార్మట్,ట్రైనీ కలెక్టర్ అభీ గ్యాన్ మలవీయ, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఉత్పల్ కుమార్, ఆర్ ఎం ప్రభుదాస్, గ్రామ పెద్ద జంగు పటేల్, తదితరులు పాల్గన్నారు.

## మాతాశిశు సంరక్షణ, క్రిటికల్ కేర్ యూనిట్ ను సందర్శించిన కలెక్టర్



**జననినాదం,నిజామాబాద్,20:** జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన మాతాశిశు సంరక్షణ (ఎంసీహెచ్), క్రిటికల్ కేర్ యూనిట్ లతో కూడిన భవన సముదాయాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం సందర్శించారు. సుమారు 38.75 కోట్ల రూపాయలను వెచ్చిస్తూ అన్ని హంగులతో అందుబాటులోకి తెచ్చిన ఎంసీహెచ్, క్రిటికల్ కేర్ యూనిట్ లను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఈ నెల 22న లాంఛనంగా ప్రారంభోత్సవం చేయనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఎంసీహెచ్ భవన సముదాయాన్ని శుక్రవారం సందర్శించి ప్రారంభోత్సవ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జీ+4 అంతస్థులతో కూడిన ఈ భవన సముదాయంలో అందుబాటులోకి తెస్తున్న వివిధ విభాగాలను సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వివిధ అంతస్థులలో నెలకొల్పిన ఆయా విభాగాలకు సంబంధించిన వివరాలు స్పష్టంగా తెలిసేలా బోర్డులను ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. భవన సముదాయం లోపల, బయట పరిసర ప్రాంతాలలో ఎక్కడ కూడా చెత్తాచెదారం లేకుండా చక్కగా శుభ్రం చేయించాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ, జిల్లా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్, ఇంజనీరింగ్ విభాగం అధికారి ప్రవీణ్, వైద్యాధికారులు ఉన్నారు.

## అట్టహాసంగా భారత్ లఘు చిత్రం ప్రారంభం

**క్లాప్ కొట్టిప్రారంభించిన**

**శికారిగోపికఅష్ణరాష్ట్రకార్యదర్శి**



**జననినాదం,కోరుట్ల,జగిత్యాల20:** స్థానిక పట్టణంలోని కల్లూరు రోడ్ లో నూతన లఘు చిత్రం రాజ్ ఫోక్ మ్యూజిక్ ఛానెల్ క్రియేషన్ లో రాజ్ చరణ్ సినీ దర్శకత్వంలో అట్టహాసంగా జరిగింది .భారత్ అనే లఘు చిత్రం ప్రారంబానికి ముఖ్య అతిథులుగా పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికఅష్ణ హాజరై క్లాప్ కొట్టి ప్రారంభించారు.అనంతరం బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ కొబ్బరికాయ కొట్టి షూటింగ్ ను ప్రారంభించారు .కెమెరా ప్రారంభకులు గుంటుక జ్ఞానేశ్వర్. చిత్ర ప్రారంభోత్సవ శుభ సందర్భంగా సీనియర్ దర్శకులు ముత్యాల నరేష్ రాజ్ చరణ్ సంయుక్తంగా మాట్లాడుతూ భారత్ సినిమా రాజకీయ నేపథ్యం మరియు రాయలసీమ బ్యాక్ గ్రౌండ్, రాజకీయ విలువలతో కూడుకున్న మంచి సందేశాత్మక చిత్రమని అన్నారు.ఇట్టి సినిమా ప్రారంబోత్సవ వేడుక లో సినీ నటి నటులు,సాంకేతిక నిపుణులు మరియు చిత్ర బఅందం తదితరులు పాల్గన్నారు. ఇట్టి చిత్రం మంచి విజయాన్ని తీసుకురావాలని.యువత నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలనికోరారు.

## వృద్ధ దంపతుల ఇంట్లో చోరీ కేసుని చేదించిన పోలీసులు

**వివరాలు వెల్లడించిన జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**హారారిలో మంచిర్యాలకు చెందిన ముకునూరి కిరణ్ కుమార్**




**జననినాదం,జగిత్యాల జిల్లా ప్రతినిధి 20:** భారీ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మున్నీసుల శ్రీనివాస్, చిప్పబత్తుల తులసయ్య, బక్కెనపల్లి అరుణ్, యశోద శ్రీనివాస్, సైదు సహదేవ్, రత్నం మాణిక్యం, ముకునూరి కిరణ్ కుమార్ ఓ గ్యాంగ్ గా ఏర్పడ్డారు. వీరు కొన్ని రోజుల నుండి కిరణ్ దగ్గర ఉన్న ఒక యంత్రంతో గుప్త నిధుల కోసం వెతుకుతున్నారు. ఎక్కడా గుప్త నిధులు దొరకకపోవడంతో పై వారందరూ కలిసి బాగా డబ్బులు ఉన్న వారి ఇంట్లో దోపిడీ చేసి వచ్చిన డబ్బులతో జల్సా చేద్దామనుకున్నారు. తుమ్మెనల దగ్గర గల సహదేవ్ హోటల్లో కలిశారు. బీర్పూర్ లో డబ్బులు, బంగారం ఉన్న వ్యాపారి కాసం ఈశ్వరయ్య ఇంట్లో అతడు, అతని భార్య మాత్రమే ఉంటారని, వాళ్ల ఇంట్లో చొరబడి దోపిడీ చేస్తే డబ్బు, బంగారు ఆభరణాలు దొరుకుతాయని పథకం వేశారు. గత శుక్రవారం రాత్రి అందరూ కలిసి తుమ్మెనాల దగ్గర గల సహదేవ్ హోటల్లో కలుసుకొని మంకీ క్యాప్ లు ధరించి బమ్మ తుపాకీలు పట్టుకొని కిరణ్ కుమార్, అరుణ్, తులసయ్య, మున్నేసుల శ్రీనివాస్ కలిసి ఒక నెంబర్ లేని వైట్ కలర్ స్కూటీ, బ్లాక్ కలర్ ఫ్యాషన్ ప్రో బైక్ ల మీద బీర్పూర్ కి వెళ్లి అర్ధరాత్రి రెండు గంటల సమయంలో కాసం ఈశ్వరయ్య ఇంటి వెనకాల నుండి గోడ దూకి బాత్రూమ్ లోకి వెళ్లి దాచుకొని ఉన్నారు. ఉదయం ఐదు గంటలకు వ్యాపారి ఈశ్వరయ్య బాత్రూమ్ కి వెళ్లడానికి రాగా అతనిని గట్టిగా అధిమి పట్టి బమ్మ తుపాకీతో తల మీద కొట్టి చంపుతామని బెదిరించి ఇంట్లోకి ఈడ్చుకెళ్లారు. అతని భార్యను కూడా కొట్టి దుస్తులు నోట్లో కుక్కి వారిని కట్టేశారు. వారి ఒంటి మీద ఉన్న బంగారు ఆభరణాలు, ఇంట్లో ఉన్న డబ్బులు దోపిడీ చేసుకొని అక్కడి నుండి ఫారెస్ట్‌మార్గం ద్వారా పారిపోయి తుమ్మెనలకు చేరుకున్నారు. అప్పటికే అక్కడ సహదేవ్, రత్నం మాణిక్యం వేచి ఉన్నారు. అందరూ కలిసి పారిపోవాలని ప్లాన్ వేశారు. దీనిపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తులోభాగంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ఆదేశానుసారం జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బఅందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో కొందరు నిందితులు ధర్మపురి మండలంలోని తుమ్మెనలగుట్ట దగ్గర ఉన్నారని నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం ఉదయం 11 గంటలకు సహదేవ్ హోటల్ దగ్గర ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు. పట్టుబడ్డ నిందితులు మునియాల్ కు చెందిన శ్రీనివాస్, చిప్ప బత్తుల తులసయ్య, లక్షట్ పేట్ కు చెందిన బక్కినపల్లి అరుణ్, గుత్రాజ్ పల్లికి చెందిన యశోద శ్రీనివాస్, బీర్పూర్ కు చెందిన సైదు సహదేవ్, అనంతరంనకు చెందిన రత్నం, మురమడుగులకు చెందిన మాణిక్యంను అరెస్టు చేశారు. మరో నిందితుడు మంచిర్యాలకు చెందిన ముకునూరి కిరణ్ కుమార్ పరారీలో ఉన్నాడు. నిందితులను అరెస్టు చేసి వారి వద్ద గోల్డ్ బ్రాస్లెట్ చైన్, పుస్తెలతాడు, గోల్డ్ రింగ్, రెండు తులాల చైన్, పది వేల నగదు, ఆరు స్మార్ట్ ఫోన్లు, పల్సర్ బైక్, బమ్మ తుపాకీలు రెండు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించి నేరస్తులను పట్టుకోవడంలో పాల్గన్న సీఐ వై.కఅష్ణారెడ్డి, ఎస్సైలు కుమారస్వామి, సుధాకర్, శ్రీధర్ రెడ్డి, దత్తాత్రి,హెడ్ కానిస్టేబుల్ గంగాధర్, కానిస్టేబుల్స్ గంగాధర్, శ్రీనివాస్, వెంకటేష్, ముత్తయ్య, సుమన్, రవి, రమేష్ నాయక్, లింగారెడ్డి, శివ, పరమేష్ జలంధర్, టెక్నికల్ సిబ్బందిని ఎస్పీ అశోక్ కుమార్ అభినందించి ప్రోత్సాహకం అందించారు.

## బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు



జననినాదం, రామడుగు20: రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామానికిచెందినబీఆర్ఎస్ పార్టీగోపాల్ రావుపేట గ్రామశాఖ అధ్యక్షులు పూడూరి బాలరాజు హాట్ ప్రాబ్లం తో ఐదు రోజులుగా హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ శుక్రవారం బాలరాజు ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య విషయం అడిగి తెలుసుకున్నారు. సుంకే రవిశంకర్ వెంట కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ దాసరి రాజేందర్ రెడ్డి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రేణికుంట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి జాతర కరపత్రం ఆవిష్కరణ



**జననినాదం,కోరుట్ల,జగిత్యాల 20:** కోరుట్ల పట్టణంలో వెలసిన అయ్యప్ప ఆలయంలో నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా ఈనెల 27వ తేదీ శుక్రవారం రోజున అయ్యప్ప స్వామి జాతర కరపత్రం ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రాముశర్మ ఆవిష్కరించారు.ఇట్టి జాతరలో ఉదయం అయ్యప్ప మూల విరాట్టుకు మహా అభిషేకాలు, గణపతి హోమం అనంతరం దివ్య పదునెట్టాంబడి పూజ,రథోత్సవం నిర్వహిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా అయ్యప్ప దేవాలయం కమిటీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి మాట్లాడుతూ జాతర సందర్భంగా నిర్వహించే మహా అన్న ప్రసాద వితరణలో భక్తులు,స్వాములు అధిక సంఖ్యలో పాల్గనాలని, అన్న ప్రసాద వితరణలో సేవా సంస్థల సభ్యులు,యువజన సంఘ సభ్యులు పాల్గని స్వామి కఅపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రచార,సహాయ కార్యదర్శులు చలిగంటి వినోద్ కుమార్,కాసు క్రాంతి,ఉపాధ్యక్షులు నిమిషకవి నాగరాజు, గౌరవ సలహాదారులు,గడ్డం మధు,మర్రి పెల్లి రవి గౌడ్,గాజెంగి లక్ష్మీపతి, అల్వాల శ్రీనివాస్,నేతి శ్రీకాంత్,వాన్కార్ రాజు,కల్లూరి సాయి,దీక్షా స్వాములు పాల్గన్నారు.

జననినాదం

# తగ్గుతున్న ప్రాతినిధ్యం



భారతీయ కార్పొరేట్ కంపెనీల్లో మహిళా డైరెక్టర్ల ప్రాతినిధ్యం తగ్గుతున్నదట. నిఫ్టీలో లిస్ట్ అయిన టాప్-100 కంపెనీల్లోని ఐదు శాతం సంస్థల్లో ఇప్పటికీ మహిళా ఇండిపెండెంట్ డైరెక్టర్లు లేరట. కార్పొరేట్ గవర్నెన్స్ సర్వే సంస్థ.. 'ఎక్సలెన్స్ ఎనేబ్లర్స్' తాజాగా నిర్వహించిన ఓ అధ్యయనం.. ఈ విషయాన్ని బయట పెట్టింది. గత మూడేళ్లుగా ఈ సంఖ్య క్రమక్రమంగా తగ్గుతున్నదనీ, అదే సమయంలో ఇండిపెండెంట్ డైరెక్టర్ల సంఖ్య పెరుగుతున్నదని వెల్లడించింది. 'ఎక్సలెన్స్ ఎనేబ్లర్స్' సర్వే ప్రకారం.. భారతీయ కార్పొరేట్ సంస్థల్లో మహిళా డైరెక్టర్ల సంఖ్య.. 2021లో 57 ఉండగా.. 2022లో 56కు, 2023లో 54కు, 2024లో 53కు పడిపోయింది. అయితే, మొత్తం డైరెక్టర్ల శాతంలో మహిళా డైరెక్టర్ల సగటు మాత్రం అలాగే (20 శాతం) ఉంది. మహిళా స్వతంత్ర డైరెక్టర్లు మాత్రం.. 2021లో 101 మంది ఉండగా.. 2022లో 133, 2023లో 139, 2024లో 147కు పెరిగారు. కార్పొరేట్ కార్యాలయాల్లో సమర్థులైన మహిళలను గుర్తించడం, వారికి వృత్తిపరమైన పురోగతిని కల్పించినప్పుడే ఆయా సంస్థల బోర్డుల్లో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతుందని ఈ సర్వే చెబుతున్నది. అదే సమయంలో చైర్‌పర్సన్/ఎండీలుగా ఎదగడానికి, వివిధ బోర్డుల కమిటీలలో చేరి, వాటికి అధ్యక్షత వహించడంపైనా మహిళా ఉద్యోగులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉన్నదని సూచిస్తున్నది.

# షుగర్.. టెర్రర్!



ప్రపంచంలో వేగంగా విస్తరిస్తున్న వ్యాధుల్లో.. మధుమేహం ముందు వరుసలో ఉన్నది. వయసు, లింగభేదం లేకుండా ఈ వ్యాధి అందర్నీ ఇబ్బంది పెడుతున్నది. అయితే.. గర్భిణుల్లో షుగర్ వ్యాధి చాపకింద నీరులా వ్యాపిస్తున్నదని ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జెస్టేషనల్ డయాబెటిస్.. తల్లితోపాటు బిడ్డకూ హాని కలిగిస్తుందని హెచ్చరిస్తున్నారు. తగు జాగ్రత్తలు తీసుకుంటే.. ఆరోగ్యవంతమైన, పండంటి బిడ్డలకు జన్మనివ్వొచ్చని చెబుతున్నారు. సాధారణ మహిళలతో పోలిస్తే.. గర్భిణుల్లో ఇన్సులిన్‌కు ప్రతికూల హార్మోన్లు (కార్టిసోల్), మాయకు సంబంధించిన హార్మోన్లు ఎక్కువగా విడుదల అవుతాయట. ఫలితంగా ఇన్సులిన్ సామర్థ్యం తగ్గి.. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయట. దీనిని నిర్లక్ష్యం చేస్తే.. తల్లికి ఇబ్బంది కలగడంతోపాటు పిండం ఎదుగుదల మీదా ప్రభావం చూపుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. డయాబెటిస్ ముదిరితే.. పిండం అవయవాల తయారీ మందగిస్తుందనీ, పుట్టిన తర్వాత గుండె, ఊపిరితిత్తుల జబ్బులు వచ్చే ప్రమాదం ఉంటుందనీ చెబుతున్నారు. దీనినుంచి బయటపడాలంటే.. జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని, ఆహారం విషయంలో నియమాలు పాటించాలని సూచిస్తున్నారు. ఎప్పటికప్పుడు రక్తంలో గ్లూకోజ్ మోతాదును పరీక్షించుకుంటూ.. వైద్యుల సలహామేరకు మందులు వాడాలని అంటున్నారు.



### ఆదిలాబాద్ కవ్వాల్ అభయారణ్యంలో

# విదేశీ పక్షుల సందడి..

అదిలాబాద్, డిసెంబర్ 19: ఉమ్మడి ఆదిలాబాద్ లోని కవ్వాల్ అటవీ ప్రాంతంలో ప్రకృతి అందాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అటవీ శాఖ ఆధ్వర్యంలో ఇటీవల బర్డ్, బటర్ ఫ్లై వాక్ నిర్వహించారు. కాగా అడవిలో పలు అరుదైన పక్షులు పర్యటకులను కనువిందు చేశాయి.కవ్వాల్ టైగర్ జోన్లోని జన్నారం అటవీ డివిజన్లో పక్షులు ఆవాసాలు ఏర్పాటు చేసుకుని చూపరులను ఆకట్టుకుంటున్నాయి. పక్షి ప్రేమికులు వాటిని తిలకించేందుకు అటవీశాఖ అధికారులు బర్డ్ వాక్ పేరిట అవకాశం కల్పిస్తున్నారు. రెండేళ్లుగా ఫిబ్రవరిలో బర్డ్వాక్ నిర్వహించగా వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి అనేక మంది పక్షి ప్రేమికులు వచ్చి పక్షులను తమ కెమె రాల్లో బందించు కుంటున్నారు.జన్నారం అటవీ డివిజన్ లోని కల్పకుంట, బైసన్ కుంట, మైసమ్మకుంట, తదితర ప్రాంతాల్లోని అడవుల్లో వివిధ రకాల పక్షులు ఆవాసాలు ఏర్పాటు చేసుకున్నాయి. విదే శాల నుంచి వచ్చిన పక్షులు కూడా ఇక్కడ కనిపి స్తాయి. ఎప్పుడూ చూడని అరుదైన పక్షులకు ఆవాసంగా జన్నారం అటవీ డివిజన్ ఉంది. అధి కారులు, సిబ్బంది పక్షుల రకాలు, వాటి శాస్త్రీయ నామాలు, వివరాలు తెలుసుకునేందుకు తగిన చర్యలు తీసుకున్నారు. అప్పటి నుంచి కవ్వాల్ టైగర్ జోన్లోని జన్నారం అటవీ డివిజన్ ను పక్షు లకు కూడా ఆవాసంగా గుర్తించారు.రెడ్ రీసెల్డ్ ల్యాప్ విగ్, వైట్ ఐ బెజార్డ్, ఫైడ్ కింగ్ ఫిషర్, వైట్ త్రోటెడ్ కింగ్ ఫిషర్ వంటి పక్షులు కనిపించాయని అధికారులు అటవీ శాఖ అధికారులు తెలిపారు.కావ్వాల్ లో పక్షులను చూసేందుకు తమ కెమెరాల్లో బంధించేందుకు ఫోటోగ్రాఫర్లు అధిక సంఖ్యలో వస్తున్నందున అటవీ శాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నారు. పక్షులని తమ కెమెరా లో బందించేందుకు తదితర ప్రాంతాల నుండి మహారాష్ట్ర, కాకినాడ, హైదరాబాద్, వరం గల్, కరీంనగర్, తదితర ప్రాంతాల నుంచి పక్షి ప్రేమికులు, ఫోటోగ్రాఫర్లు వచ్చి తమ కెమెరా లో బందిస్తున్నారు.రాత్రి అక్కడే ఉండి ఉదయం పక్షులను తిలకించే వీలు కల్పిస్తు న్నారు. ఉదయం బర్డ్వక్ చేసు కునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సాయంత్రం సమావేశం ఏర్పాటు చేసి వారి అనుభవాలను తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా అడవుల్లో రెడ్ రీసెల్డ్ ల్యాప్ విగ్, వైట్ ఐ బెజార్డ్, ఫైడ్ కింగ్ ఫిషర్, వైట్ త్రోటెడ్ కింగ్ ఫిషర్ వంటి పక్షులు కనిపించాయని కవ్వాల్ పర్యాటకులను ఆకర్షిస్తోందని అధికారులు తెలిపారు.బర్డ్వాకా ఫెస్టివల్ కు వచ్చే ప్రకృతి ప్రేమికులకు అటవీశాఖ అధికారులు మంచి ఆతిథ్యం ఇస్తున్నారు. నేచర్ ఎంజాయ్ చేసే విధంగా వచ్చిన వారికి జన్నారం అటవీ డివిజన్ లోని బైనస్ కుంట, ఇండన్ పల్లి రేంజ్ లోని బర్డ్సేట్ బేస్ క్యాంప్లలో డేరాలు ఏర్పాటు చేసి అందులో బస చేసే విధంగా ఏర్పాట్లు చేయనున్నారు

# పిల్లల్లో చదవడం పై ఆసక్తి పెంచడం ఎలా?



చదవడం అనేది మన జీవితం లోని ముఖ్యమైన భాగం.చాలా మంది పిల్లలు చదవడం పై ఆసక్తి కోల్పోతున్నారు. ఇది వారి అభివృద్ధిని ప్రభావితం చేస్తుంది. చదవడం లో ఆసక్తి పెంచడానికి కొన్ని మార్గాలు ఉన్నాయి. పిల్లలు చదవడానికి సరైన పుస్తకాలను ఎంచుకోవడం చాలా ముఖ్యం.వారికి ఆసక్తి కలిగించే కథలు, కామిక్ బుక్స్, లేదా సరదా మరియు సులభంగా చదవగలిగే పుస్తకాలను ఇవ్వడం వల్ల వారు చదవడానికి ఆసక్తి పెరుగుతుంది. పిల్లలు వారి ఆసక్తికి అనుగుణంగా పుస్తకాలు ఎంచుకోడం వల్ల చదవడం మరింత సుఖంగా మారుతుంది.పిల్లలతో కలిసి చదవడం. పిల్లలు తమ తల్లిదండ్రుల లేదా పెద్దలతో కలిసి పుస్తకాలు చదివే సామర్థ్యాన్ని పెంచుతారు. వారు పుస్తకంలో ఉన్న కథల గురించి మాట్లాడడం, ప్రశ్నలు అడగడం, భావాలను పంచుకోవడం ద్వారా చదవడానికి ఆసక్తి పెరుగుతుంది. చదవడానికి ఒక ప్రత్యేక సమయం ఏర్పాటు చేయడం.ఆధునిక టెక్నాలజీని ఉపయోగించడం. పిల్లలు ఇ-బుక్స్, ఆడియో బుక్స్ లేదా వీడియోలు ద్వారా కథలు వినడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఇది వారి చదవడంపై ఆసక్తిని పెంచే ఒక మార్గం. పిల్లలకు ప్రతిభావంతమైన విజయం కోసం ప్రోత్సాహం ఇవ్వడం చాలా ముఖ్యం.చదవడం ద్వారా వారు మంచి నైపుణ్యాలను, జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకుంటారు.ప్రతి రోజు ఒక స్థిరమైన సమయాన్ని నిర్ణయించుకుని ఆ సమయంలో పిల్లలు పుస్తకాలు చదవాలి.ఈ అలవాటు వారిలో చదవడానికి సంబంధించిన ఆసక్తిని పెంచుతుంది.చదవడం ద్వారా వారు మంచి నైపుణ్యాలను, జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకుంటారు. ఈ విధంగా, పిల్లల్లో చదవడంపై ఆసక్తి పెంచవచ్చు.

# కోడిగుడ్డు ధర 21 వేలు!

### వేలంలో పోటీ పడి మరీ కొనుగోలు



లండన్, : సాధారణంగా ఓ కోడిగుడ్డు ధర రూ.6-7 ఉంటుంది. అయితే, యూకేలో మాత్రం ఓ కోడిగుడ్డు ఏకంగా రూ.21 వేలకు అమ్ముడుపోయింది. పైగా దీనిని కొనేందుకు ఔత్సాహికులు పోటీ పడ్డారు. అండాకారంలో ఉండే సాధారణ కోడిగుడ్లకు భిన్నంగా గుండ్రంగా ఉండటమే ఈ కోడిగుడ్డు ప్రత్యేకత. ఏమాత్రం తేడా లేకుండా, పూర్తి గుండ్రంగా ఉండే కోడిగుడ్లు చాలా అరుదుగా కనిపిస్తాయని, వంద కోట్ల గుడ్లలో ఒకటి ఇలా ఉంటుందని చెప్తున్నారు. బెర్క్‌షైర్‌కు చెందిన ఎడ్ పౌనెల్ అనే వ్యక్తి మొదట దీన్ని ఒక పబ్‌లో సుమారు రూ.16 వేలకు కొన్నారు. అయితే, అరుదైన ఈ గుడ్డును దాతృత్వ వేలం కోసం వినియోగించాలని నిర్ణయించి ఇవెంటస్ ఫౌండేషన్‌కు విరాళంగా ఇచ్చారు. ఈ ఫౌండేషన్ నిర్వహించిన వేలంలోనే అసాధారణ రీతిలో రూ.21 వేలకు ఈ కోడిగుడ్డు అమ్ముడుపోయింది.

# కాళేశ్వరం విచారణ.. అన్ని వేళ్లు కేసీఆర్ వైపే



హైదరాబాద్, డిసెంబర్ 20,: ళేశ్వరం ప్రాజెక్టును కట్టాలన్నది అప్పటి సీఎంగా కేసీఆర్ తీసుకున్న నిర్ణయమేనని, మేడిగడ్డ సహా మూడు బ్యారేజీల ఎంపిక కూడా ఆయనదేనని రిటైర్డ్ చీఫ్ సెక్రెటరీ ఎస్కే జోషి స్పష్టం చేశారు. వార్షిక బడ్జెట్‌లో నీటిపారుదల శాఖకు చేసిన కేటాయింపులతో పాటు సప్లిమెంటరీ పేరుతో నిధులు విడుదలయ్యేవన్నారు. భారీ ప్రాజెక్టుకు అవసరమైన ఆర్థిక వనరులు కష్టసాధ్యం కావడంతో కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాల్సి వచ్చిందన్నారు. జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలోని ఎంక్వయిరీ కమిషన్ బుధవారం నిర్వహించిన క్రాస్ ఎగ్జామినేషన్‌లో భాగంగా ఈ విషయాలు వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో తుమ్మిడిహట్టి దగగర ప్రాణహిత ప్రాజెక్టు కట్టాలనే నిర్ణయం జరిగిందని, నీటి లభ్యత లేదని కేంద్ర జల సంఘం ఇచ్చిన రిపోర్టుతో పాటు మహారాష్ట్రలో ముంపు ప్రాంతం ఉంటుండడంతో వచ్చిన అభ్యంతరం కూడా మరో కారణమని జస్టిస్ ఘోష్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.ప్రాజెక్టు స్థలాన్ని అప్పటి సీఎం కేసీఆర్ మార్చాలనే నిర్ణయం తీసుకున్నారని ఎస్కే జోషి తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమంటూ పదేపదే ప్రస్తావించినా కేసీఆర్ పేరును వెల్లడించడానికి తటపటాయించారు. కేబినెట్ సమావేశంలో జరిగిన నిర్ణయమంటూ కొద్దిసేపు దాటవేశారు. మంత్రులందరూ ఉమ్మడిగా తీసుకున్న నిర్ణయమని, ఇరిగేషన్ శాఖ నుంచి వచ్చిన ప్రతిపాదన అని సీఎం కంటే కేబినెట్ విస్తృతమైనదని, పెద్దదని ఇలాంటి పలు రకాల వాదనలను తెరపైకి తెచ్చారు. హై పవర్ కమిటీ ఏర్పాటు, ఐబీఎం కమిటీ నిర్ణయం, ప్రాజెక్టుకు ప్రభుత్వం నుంచి మంజూరైన అనుమతులు, ఇలాంటి విషయాల్లోనూ సూటిగా సమాధానం చెప్పకుండా దాటవేయడంతో జస్టిస్ ఘోష్ తనదైన శైలిలో వివరాలను రాబట్టారు. హైపవర్ కమిటీ, ఐబీఎం కమిటీల గురించి తనకు అవగాహన లేదని బదులివ్వడంతో ఆ ఉత్తర్వులను చూపించడంతో అనివార్యంగా ఒప్పుకోక తప్పలేదు. ప్రాజెక్టుకు ప్రభుత్వం ఇచ్చిన అనుమతుల గురించి ఎస్కే జోషి బదులిస్తూ, ఇది ఒక కాంప్లెక్సు ప్రాజెక్టు అని, మొత్తం 28 ప్యాకేజీలు, 8 లింకులు ఉన్నందున వేర్వేరు తేదీల్లో అనుమతులు మంజూరై ఉండొచ్చని, మొత్తంగా దాదాపు 200 ఉంటాయని సూచనప్రాయంగా తెలిపారు. బ్యారేజీ నిర్మాణ సంస్థలు ఇతర సబ్ ఏజెన్సీల నుంచి తీసుకున్న సాయంపై వివరణ ఇస్తూ, కాంట్రాక్ట్ సంస్థలు అవసరాన్ని బట్టి వేరే సబ్ కాంట్రాక్టు కంపెనీల సాయం తీసుకొని ఉండొచ్చన్నారు. బ్యారేజీల డిజైన్ల లోపం, ఆపరేషన్, మెయింటెనెన్స్ లోపం, గేట్ల ఆపరేషన్‌ల లోపం వంటి కారణాలతో మేడిగడ్డ కుంగిపోయి ఉండొచ్చని వెల్లడించారు. పబ్లిక్ బాండ్స్ ఇష్యూ చేయలేదని, బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని ప్రాజెక్టును నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.మేడిగడ్డ బ్యారేజీలో నీళ్లు కుంగడానికి కారణం గేట్ల ఆపరేషన్స్ సరిగ్గా లేకపోవడమేనని పేర్కొన్న ఆ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీగా పనిచేసిన రజత్ కుమార్, నాణ్యతలో లోపం కూడా ఉండొచ్చన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్ణయాన్ని అసెంబ్లీ వేదికగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ రూపంలో వివరించారని, ఆ తర్వాత 2016లో అనుమతి ఇచ్చారని తెలిపారు. నీళ్ళను ఎగువ ప్రాంతానికి లిఫ్ట్ చేయడానికి వీలుగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీల్లో నిల్వ చేయాల్సి వచ్చిందని వివరించారు. తొలుత 2019 సెప్టెంబరులో వరదలు వచ్చాయని, అప్పుడే మేడిగడ్డ బ్యారేజీలో లోపం వెలుగులోకి వచ్చిందన్నారు. దిద్దుబాటు చర్యలు చేపట్టడానికి ఎలక్షన్ కోడ్ ఆంక్షలు అడ్డం వచ్చాయని చెప్పారు. నీరు నిల్వ ఉన్నందునే పిల్లర్ కుంగిన ప్రాంతంలో ఫౌండేషన్ కింద ఏం జరిగిందో వెంటనే తెలుసుకోలేకపోయినట్లు తెలిపారు. పునాది కింద ఇసుక కొట్టుకుపోవడం వల్లనే డ్యామేజీ జరిగి ఉండొచ్చన్నారు.నిర్మాణపు పనుల్లో నాణ్యత సరిగ్గా లేకపోవడంతో పాటు గేట్లను సరిగ్గా నిర్వహించకపోవడం, సకాలంలో సరైన తీరులో మెయింటెనెన్స్ పనులను చేపట్టకపోవడం కూడా కారణమన్నారు. మొదటిసారి లోపం వచ్చిన తర్వాత చర్యలు చేపట్టడానికి ఇబ్బందులు ఎదురైనా 2020, 2021లో వచ్చిన వరదలప్పుడూ బ్యారేజీలు తట్టుకుని నిలబడ్డాయని గుర్తు చేశారు. నిజానికి బ్యారేజీల గేట్ల నిర్వహణ బాధ్యత ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్‌దేనని అన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు గురించి ప్రస్తావిస్తూ ఇరిగేషన్ డిపార్టుమెంటు ప్రతిపాదనల మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుని పేమెంట్ చేసిందని తెలిపారు. బ్యారేజీ పిలర్ల కుంగుబాటుపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చేసిన కామెంట్లపై స్పందించడానికి రజత్ కుమార్ నిరాకరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఆదాయం సమకూరే మార్గాలపై డీపీఆర్‌లోనే ప్రభుత్వం వివరణ ఇచ్చిందని, కేంద్ర జల సంఘం సహా ద్రవ్య సంస్థలు సైతం సంతృప్తిచెంది రుణాలను ఇచ్చాయన్నారు. పరిశ్రమలకు నీటిని సరఫరా చేయడంతో పాటు మిషన్ బగీరథకు త్రాగునీటిని ఇవ్వడం ద్వారా రెవెన్యూ సమకూరుతుందని, మరోవైపు ఆయకట్టు పెరగడం ద్వారా 'పిసికల్చర్' ద్వారానూ ఆదాయం వస్తుందని చెప్పారు. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత మాత్రమే ఆ ఆదాయం సమకూరుతుందని, అప్పటివరకూ రుణాలను, వాటిపై వడ్డీని ప్రభుత్వమే కట్టాల్సి ఉంటుందన్నారు.కాళేశ్వరం ఎంక్వయిరీ కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్‌కు హాజరు కావాల్సిందిగా ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌కు నోటీసులు జారీ అయ్యాయి. కానీ అసెంబ్లీ సెషన్ జరుగుతున్నందున విచారణకు తాను హాజరు కాలేనంటూ కమిషన్‌కు రిప్లై ఇచ్చారు. అసెంబ్లీ సెషన్ పూర్తయ్యేంతవరకూ వీలు పడకపోవచ్చన్న తీరులో కమిషన్‌కు సమాచారం ఇచ్చినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. ఒకటి రెండు రోజుల అనంతరం మరోసారి నోటీసులు జారీ చేసి ఆమె నుంచి వచ్చే సమాధానాన్ని తెలుసుకుని తదుపరి చర్యలపై కమిషన్ నిర్ణయం తీసుకోనున్నది.కమిషన్ నిర్వహిస్తున్న క్రాస్ ఎగ్జామినేషన్‌లో భాగంగా రిటైర్డ్ చీఫ్ సెక్రెటరీ సోమేశ్ కుమార్‌ను జస్టిస్ పీసీ ఘోష్ విచారించే అవకాశమున్నది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి చీఫ్ సెక్రెటరీ హోదాలో తీసుకున్న నిర్ణయాలు, తెలిపిన ఆమోదం తదితరాలపై ఆయనను ప్రశ్నించే ఛాన్స్ ఉంది. ఆర్థికపరమైన అంశాలకు సంబంధించి ప్రస్తుతం ఫైనాన్స్ డిపార్టుమెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీగా ఉన్న రామకృష్ణారావును సైతం కమిషన్ ఈ దఫాలోనే విచారించనుంది.

# కేంద్రమంత్రి అమిత్ షాను మంత్రిపదవి నుంచి తక్షణమే భర్తరఫ్ చేసి క్షమాపణ చెప్పాలి..

### మాల మహానాడు ఆఫ్ ఇండియా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య

జననినాదం,కమాన్ పూర్ డిసెంబర్ 20: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్రమంత్రి అమీత్ షా అహంకార పూరిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం. బుధవారం పార్లమెంట్ లో కేంద్ర మంత్రి స్థానంలో ఉన్న అమిత్ షా సభలో భారతరత్న , భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానిస్తూ కించపరచడం జరిగింది. పదేపదే సభలో అంబేద్కర్ అంబేద్కర్ అనే బదులు దేవుడి . పేరు కోరికలైనా తీరుస్తాడు అంటూ సంబోధిస్తూ అవమానపరచడం జరిగింది. ఈరోజు భారతదేశంలో అందరూ స్వేచ్ఛగా, సమానత్వంగా, ప్రేమ పూర్వక వాతావరణం,లో జీవించడానికి కారణమైన భారత రాజ్యాంగాన్ని . రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానిం చిన అమిత్ షా క్షమాపణ చెప్పాలని వ్యాఖ్యలు వెనక్కి తీసుకో వాలని.. నిరసనగా పాలకుర్తి మండలం కన్నాల"అంబేద్కర్ కాలనీ బాబాసాహెబ్ విగ్రహం ముందు .. నిరసన తెలుపుతూ నినాదాలు చేయడం జరిగింది.. . కన్నాల గ్రామ మాల సంఘం అధ్యక్షుడు బుట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో . మాల మహానాడు ఆఫ్ ఇండియా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు . డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య.. బుట్టి కృష్ణ ప్రసాద్.. దేవి శ్రీనివాస్.. బుట్టి మీణయ్య. ఇటుకల రమ్య.. కాసర్ల ఆదిత్య. . దేవి వినీత్.. రాజేశ్వరి. చింటూ. తదితరులు పాల్గొన్నారు..

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem (Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.

# పెళ్లి తర్వాత ఇవేం పనులమ్మా కీర్తి..





సౌత్ ఇండియాలో అందం పరంగా కానీ, నటన పరంగా కానీ అద్భుతంగా రాణించి అవార్డులు, రివార్డులు అందుకున్న హీరోయిన్లు చాలా తక్కువ మంది మాత్రమే ఉన్నారు. ఆ తక్కువమందిలో ఒకరు కీర్తి సురేష్. ఈమె తల్లి మేనకా కూడా ఒకప్పుడు సినీ హీరోయినే. మలయాళం లో పెద్ద సూపర్ స్టార్. కీర్తి సురేష్ తండ్రి కూడా ఒక డైరెక్టర్. అమ్మానాన్నలు ఇద్దరు సినీ ఇండస్ట్రీ కి చెందినవాళ్లు కావడంతో కీర్తి సురేష్ బాల్యం నుండే నటించడం మొదలు పెట్టింది. బాలనటిగా పలు మలయాళం సినిమాల్లో నటించిన ఈమె, ఆ తర్వాత హీరోయిన్ గా రీ ఎంట్రీ ఇచ్చి నేడు ఈ స్థానం వరకు వచ్చింది. 'మహానటి' సావిత్రిగా అద్భుతమైన నటన కనబర్చి నేషనల్ అవార్డుని కూడా అందుకుంది. అప్పటి నుండి గ్లామర్ రోల్స్ కి దూరంగా కేవలం నటనకి ప్రాధాన్యం ఉన్న పాత్రలను మాత్రమే చేస్తూ వచ్చింది. ఇది ఇలా ఉండగా రీసెంట్ గానే ఈమె తన బాల్య స్నేహితుడు ఆంటోని ని వివాహం చేసుకుంది. ఈ పెళ్ళికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియా లో బాగా వైరల్ అయ్యాయి. చూడముచ్చటగా జంట ఉందంటూ కామెంట్స్ కూడా చేశారు. అయితే ఇప్పుడు ఈమె వివాదాల్లోకి చిక్కుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే బాలీవుడ్ లో ఈమె 'బేబీ జాన్' అనే చిత్రం లో హీరోయిన్ గా నటించింది. కోలీవుడ్ లో సూపర్ హిట్ గా నిల్చిన 'తేరి' చిత్రానికి ఇది రీమేక్. వరుణ్ ధావన్ హీరో గా నటించిన ఈ సినిమా, క్రిస్మస్ కానుకగా ఈ నెల 25 వ తారీఖున ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కాబోతుంది. ఈ సినిమాకి సంబంధించిన ప్రొమోషన్స్ లో కీర్తి సురేష్ చాలా చురుగ్గా పాల్గొంటుంది. అందులో భాగంగా ఆమె ధరించిన దుస్తులు ఇప్పుడు నేషనల్ లో సెన్సేషనల్ టాపిక్ అయ్యింది.

తన శరీరాన్ని పూర్తిగా ఎక్స్పోజ్ చేస్తూ ఎరుపు రంగు దుస్తులు ధరించిన ఈమె, మేడలో మంగళసూత్రం తో దర్శనమించింది. ఇది చూడగానే ఈమె ఏంటి ఇలా వచ్చింది. మోడరన్ డ్రెస్ లో ఇలా ఒక అమ్మాయి రావడం ఇప్పటి వరకు మేము ఎవ్వరూ చూడలేదంటూ సోషల్ మీడియా లో నెటిజెన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇలాంటి దుస్తులు వేసుకొచ్చినప్పుడు మంగళ సూత్రంని అలా అగౌరవపర్చకుండా, పైన ఏమైనా కప్పుకొని వచ్చునంటే బాగుండేది అని, చూసే ప్రేక్షకులకు ఇలా చేస్తే నచ్చదు అంటూ ఆమె అభిమానులు సైతం సోషల్ మీడియా లో కామెంట్స్ చేస్తున్నారు. మరి దీనిపై ఆమె స్పందిస్తుందా లేదా అనేది చూడాలి. ఇది ఇలా ఉండగా కీర్తి సురేష్ కి 'బేబీ జాన్' బాలీవుడ్ లో మొట్టమొదటి సినిమా. కానీ రీమేక్ సినిమా అవ్వడం తో ఈ చిత్రం కూడా ఫ్లాప్ అవుతుందని విశ్లేషకులు అంటున్నారు. ట్రైలర్ కి కూడా ఆడియన్స్ నుండి అంతంత మాత్రం గానే రెస్పాన్స్ వచ్చింది.

# ఆ ప్రేమ పేజీ తీయనా.. ప్రేయసి జ్ఞాపకాలను భార్యతో పంచుకుంటున్న వెంకటేశ్



'నాలైఫ్‌లోనున్న ఆ ప్రేమ పేజీ తీయనా.. పేజీలో రాసున్న అందాల ఆ పేరు మీనా.. ట్రైనర్‌గా నేనుంటే ట్రైనీగా వచ్చిందా కూనా.. వస్తునే వెలుగేదో నింపింది ఆ కళ్లలోనా.. చిత్రంగా ఆ రూపం.. చూపుల్లో చిక్కిందే.. మత్తిచ్చే ఓ ధూపం.. ఊపిరిలో జల్లిందే..' ఈ సాహిత్యం వింటే ప్రేమించిన అమ్మాయిని గుర్తు చేసుకుంటూ అబ్బాయి పాడే పాట అని ఎవరైనా ఇట్టే చెప్పేస్తారు. అయితే.. దర్శకుడు అనిల్ రావిపూడి ఇంకాస్త కొత్తగా ఆలోచించాడు. తన ప్రేయసి జ్ఞాపకాలను భార్యతో పంచుకుంటూ భర్త పాడే పాటగా దీన్ని చిత్రీకరించాడు. ఆ భర్త విక్టరీ వెంకటేశ్ కాగా.. భార్య ఐశ్వర్య రాజేష్. ఇక ప్రేయసి ఎవరో తెలిసిందేగా.. మీనాక్షి చౌదరి. రానున్న సంక్రాంతికి సందడి ఏ స్థాయిలో ఉండనుందో ఈ పాటతో చెప్పేశారు 'సంక్రాంతికి వస్తున్నాం' టీమ్. ప్రచారంలో భాగంగా ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు, తొలిపాటగా విడుదలైన 'గోదారి గట్టు'కు అద్భుతమైన స్పందన వస్తున్న నేపథ్యంలో గురువారం విడుదలైన ఈ రెండో పాట.. తొలిపాటను మించేలా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అనంత శ్రీరామ్ రాసిన ఈ పాటను భీమ్స్ సిసిరోలియో స్వరపరచి, ప్రణవి ఆచార్యతో కలిసి ఆలపించారు. వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్న ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల కానుంది. ఈ చిత్రానికి కెమెరా: సమీర్‌రెడ్డి.

# సినిమా



# మోక్షజ్ఞ డెబ్యూ మూవీకి డైరెక్టర్ ఛేంజ్





నందమూరి బాలకృష్ణ వారసుడిగా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్న నందమూరి మోక్షజ్ఞ తేజ డెబ్యూ సినిమా గురించి ఇటీవల పలు రూమర్లు సంచలనం రేపుతున్నాయి. ప్రారంభంలో, మోక్షజ్ఞ తేజ మొదటి సినిమా కోసం ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహిస్తారని వార్తలు వచ్చాయి. కానీ, తాజాగా వచ్చిన సమాచారం ప్రకారం ఈ ప్రాజెక్టు ఇప్పుడు వాయిదా పడింది. ఆపిన ప్రాజెక్టుతో సంబంధం ఉన్న పుకార్లు నిజం కాదని, దీని పట్ల క్లారిటీ ఇచ్చారు ప్రొడక్షన్ హౌస్. అలాగే, కొన్ని రోజుల క్రితం టాలీవుడ్ లోని కొంతమంది వర్గాల్లో నాగ్ అశ్విన్, "కల్కి" సినిమా ప్యాట్‌లో ఉన్నాడు. అందువల్ల, మోక్షజ్ఞ తేజ మొదటి చిత్రానికి ఆయన దర్శకత్వం వహిస్తారని కూడా ప్రచారం జరిగింది. అయితే, ఈ వార్తలు కూడా అసత్యమని బయటపడ్డాయి. ప్రస్తుతానికి నాగ్ అశ్విన్ "కల్కి 2" సీక్వెల్ పనుల్లో బిజీగా ఉన్నారు. అలాగే, ఈ సినిమాపూర్తయ్యే వరకు, ఇతర హీరోలతో ఆయన సినిమా చేసే అవకాశం లేదు. ప్రశాంత్ వర్మ, "హనుమాన్" సినిమాతో సంచలన విజయాన్ని సాధించిన తర్వాత, మోక్షజ్ఞ తేజతో కూడి సినిమా చేస్తారని మొదట ప్రకటిం చారు. కానీ, ఈ ప్రాజెక్టు ఆగిపోవడం గురించి వచ్చిన వార్తలు నిజం కావు అని, నిర్మాణ సంస్థ ఎస్ఎల్‌వీ సినిమాస్ స్పష్టం చేసింది. వారు ఈ చిత్రానికి సంబంధించిన అప్‌డేట్స్ త్వరలో విడుదల చేస్తామని చెప్పారు. మోక్షజ్ఞ తేజ యొక్క మొదటి సినిమా గురించి ఆరా తీస్తున్న అభిమానులకు ఊరట కలిగించడానికి, ప్రొడక్షన్ హౌస్ తన అధికారిక ప్రకటన చేసింది. "అసత్యాలు నమ్మకండి," అని వారు జారీ చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఇక, మోక్షజ్ఞ తేజ తన పుట్టినరోజున ఈ సినిమా ప్రకటన చేసారు. కాగా, ఈ సినిమా డిసెంబర్ ప్రారంభంలో లాంఛ్ కావాల్సి ఉండగా, అనారోగ్య కారణాలతో సినిమా ఓపెనింగ్ ఈవెంట్‌ను రద్దు చేయాల్సి వచ్చింది.

# రీసెంట్‌గా హరి కథ అంటూ రాజేంద్ర ప్రసాద్ ?



ప్రస్తుతం తెలుగు ఓటీటీల్లో వస్తున్న కంటెంట్ ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటోంది. ఈ క్రమంలోనే, హరి కథ అనే వెబ్ సిరీస్ ప్రత్యేకంగా గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా రాజేంద్ర ప్రసాద్ పోషించిన పాత్ర మరియు ట్రైలర్‌లో కనిపించే ఆధ్యాత్మిక టచ్ ప్రేక్షకులను ఆసక్తిగా మారుస్తోంది. కానీ ఈ సిరీస్ కథ, దాని కథన శైలి ఏమిటి? ఇందులో అసలు మ్యాజిక్ ఏంటో చూద్దాం. ఈ కథ అరకు మరియు దాని చుట్టుపక్కల గ్రామాల్లో జరుగుతుంది. 80, 90 దశకాల నాటి నేపథ్యంలో, ఎస్సై విరాట్ (శ్రీరామ్) తన భార్యను ఓ ప్రమాదంలో కోల్పోతాడు. మరణానికొద్దిరోజులే ఉందని తెలిసిన విరాట్, తన కూతురికి మంచి కుటుంబాన్ని పరిచ యం చేయాలనుకుంటాడు. ఈ ప్రయత్నంలోనే అరకు ప్రాంతానికి చేరతాడు, ఎస్సై భరత్ (బిగ్ బాస్ అర్జున్) వద్దకు వెళ్తాడు. అయితే ఆ ప్రాంతంలో వరుస హత్యలు జరుగుతుంటాయి. ఆ హత్యల వెనుక స్వయంగా దేవుడే ఉన్నాడని గ్రామస్తులందరూ నమ్ముతారు. అదే సమయంలో ఎస్సై భరత్ కూడా మరణిస్తాడు. విరాట్ తన స్నేహితుడి మరణం వెనుక అసలు నిజం తెలుసుకునే ప్రయత్నం చేస్తాడు. అక్కడే రంగాచారి (రాజేంద్ర ప్రసాద్) వేషాలు, చామంతి (దివి), జర్నలిస్ట్ లీసా (పూజిత పొన్నాడ), వైదేహీ (శ్రియా కొట్టం) పాత్రలు కథనంలో కీలక మలుపులు తీసుకొస్తాయి. అసలు ఈ హత్యల వెనుక ఏం నిజం ఉంది? వాటి వెనుక దేవుడి పాత్ర నిజమేనా? హరి కథ ఓ సాంఘిక ప్రశ్నలను కలిగించే ప్రయత్నం చేస్తుంది. పుట్టుక మన చేతుల్లో ఉండదనే విషయం, అలాంటి పుట్టుక కారణంగా వివక్ష ఎదుర్కోవడం, అంటరానితనం వంటి అంశాలను ఈ సిరీస్ ప్రస్తావించింది. అప్పుడు అణగారిన వర్గాల పరిస్థితులు, నేటికీ జరుగుతున్న ఆడవారిపై అఘాయిత్యాల వంటి సమస్యలు బలంగా చూపించబడ్డాయి. ఇక కథలో హత్యలు రామాయణం, పురాణాల అవతారాలతో లింక్ చేస్తూ, అర్థవంతమైన సన్నివేశాలను దర్శకుడు పరిచయం చేశాడు. హత్యల వెనుక ఉన్న వ్యక్తులు, ఆ దేవుడి అవతారాల వెనక ఉన్న అసలు ఆలోచన ప్రేక్షకులను అంచనాలకు దూరం చేస్తాయి.